


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 20 ఏప్రిల్ 2025 పేజీలు 12


### మంచినీటి విషయంలో

# ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత రెండు రోజుల క్రితం కేపీహెచ్బీ డివిజన్ కు సంబంధించిన ప్రజలు మంచినీరు సరిగా రావడం లేదని నీటి కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మోటార్ల సహాయంతో నీరు తీసు కుంటున్నా కేసులు పెట్టి మోటార్లు ఎత్తుకుపోతు న్నారని అధికారులపై కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి ఒకటవ ఫేస్ రెండవ లైన్ ధనలక్ష్మి సెంటర్ వద్ద హెచ్ఐజి, ఈడబ్ల్యూఎస్ గృహాల సముదాయాల్లో ప్రాంతంలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వెళ్లారు.. స్థానిక ప్రజలు గత పది ఏళ్ల కాలంలో ఇంత నీటి కొరత ఎప్పుడు రాలేదని తెలిపారు. అంతేకాకుండా కలుషిత నీరు వచ్చి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. మోటర్లు సాయంతో నీరు తీసుకుంటున్న అవి కూడా తీసుకెళ్లిపో యి.. అక్రమంగా తమపై కేసులు పెడుతున్నారని ఎమ్మె ల్యేకు వివరించారు.. ఇలాగైతే ఏ విధంగా బతికేదని వాపో యారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి సాధారణ ప్రజలకు మిగతా 2లో

# దేశంలో జమిలి ఎన్నికలు తక్షణావసరం

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : దేశంలో జమిలి ఎన్నికలు తక్షణావసరమని మల్కాజిగిరి ఎం పీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. శనివారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రగతి నగర్ శ్రీకృష్ణ గార్డెన్లో వన్నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశం పైన మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, తీపి రెడ్డి వెంకట్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ పాలనలో నిరంతరాయత్వాన్ని ప్రోత్సహించడం, విధాన నిర్ణయాల్లో జాప్యాలను నివారించడం, వనరులను వేరువేరు చోట్ల ఉపయోగించాల్సిన అవసరం తగ్గించడం, ప్రాంతీయ పార్టీల ప్రాముఖ్యతను పరిరక్షించడం, మిగతా 2లో

### యాదవులు లేని మంత్రివర్గంతో

# ప్రభుత్వం పాలన సాగించలేదు

- మంత్రివర్గ విస్తరణలో యాదవ,కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ లో కురుమ, యాద వలకు మంత్రి పదవి ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్లీనరీ సమావేశం మేకల రాములు యాదవ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యలు తిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. మిగతా 2లో




# మంచినీటి విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

**మొదటి పేజీ తరువాయి :**ఎటువంటి ఇబ్బంది కలగనివ్వద్దని సూచించారు.. గత పది ఏళ్ల కాలంలో ఎప్పుడు ఇలాంటి నీటి కొరత లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్లే నీటి కొరత ఏర్పడుతుందని వండిపడ్డారు. అదేవిధంగా ఎక్కడి కక్కడ నగరంలో చెరువులను ఎండగట్టి భూగర్భ జలాలు ఇంకిపోయేలా చేశారని ఆరోపించారు.. హైదరాబాద్ నగర ప్రాముఖ్యత దిగజారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కెపిహెచ్బి కి నీటి నిలువ కోసం లక్షల గ్యాలన్లతో నీటి ట్యాంకు నిర్మించామని గతంలో ఎంతో పొదుపుగా నీటిని వాడుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునేవారుమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన విధానం తెలియడం లేదని అన్నారు ..దీంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.. ప్రజలకు ఇబ్బంది కలిగిన ఎడల ఊరుకునే ప్రసక్తే లేదని ... ఏదైనా ఇబ్బంది కలిగించిన నీటి సరఫరా కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.. హైదరాబాద్ మహానగరంలో ఒకప్పుడు బిందెలతో నీటి కోసం యుద్ధాలు జరిగేవని నేడు అదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాటర్ వర్క్స్ అధికారులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# యాదవులు లేని మంత్రివర్గంతో ప్రభుత్వం పాలన సాగించలేదు

**మొదటి పేజీ తరువాయి :**యాదవుల మధ్య ఐక్యత ఉండాలని కోరారు. కురుమలను కలుపుకొని యాదవులతో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు వేయాలని తెలిపారు. తమ పిల్లలను చదివించేలా యాదవ కుటుంబాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు గొర్రెకాపరుల ఫెడరేషన్ ను ప్రభుత్వం బలోపేతం చేయాలని కోరారు. యాదవులు లేని మంత్రి వర్గంతో ప్రభుత్వం పాలన సాగించడం సులభం కాదన్నారు. వచ్చేస్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు బిసిలకు ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు దారులందరికి రూణా లివ్వాలని కోరారు. కేంద్రంలో బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాములు యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ కు చైర్మన్, డైరెక్టర్లను నియమించి, రూ.5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. యాదవలను బిసి (డి) నుంచి బిసి (ఎ)లోకి మార్చాలని కోరారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షులుగా కొక్కు దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మల్లేశ్ యాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అంజలి దేవి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో ఆఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ , నేతలు డాక్టర్ రవికిరణ్, బాల్ రాజు యాదవ్. రాజారాం యాదవ్ , పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో జమిలి ఎన్నికలు తక్షణావసరం

**మొదటి పేజీ తరువాయి :** రాజకీయ అవకాశాలు పెంపొందించడం, పరిపాలనపై దృష్టిని కేంద్రీకరించడం, ఆర్థిక భారం తగ్గడం వంటి దేశ ప్రయోజనాలపై కాకుండా వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది దేశంలో ఎన్నికల ఖర్చులను తగ్గించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దేశంలోని అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్ ను పార్లమెంట్లో ప్రవేశపెట్టడం, దానికి దాదావు 269 మంది ఎంపీలు అనుకూలంగా ఓటు వేయడం జరిగిందని అన్నారు. దేశంలో 1952, 57, 62, 67 సంవత్సరాల్లో నాలుగు సార్లు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని, జమిలి ఎన్నికలు మనకు కొత్తకాదని పేర్కొన్నారు. ఈ జమిలి ఎన్నికల విధానం ప్రపంచ దేశాలైన స్వీడన్, జర్మనీ వంటి దేశాలలో జెమిని ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వన్నేషన్ వన్ ఎలక్షన్ నిర్వహించడం వలన లక్షల కోట్ల ప్రజాధనం వృఏథా కాకుండా కాపాడడమే కాకుండా ప్రజల, అధికారుల సమయ భారాన్ని కూడా తగ్గించవచ్చని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న ఈ అంశం పైన వారు ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జయశ్రీ, జిల్లా కార్యదర్శులు గిరివర్ధన్ రెడ్డి, విగ్నేశ్వర చారి, స్థానిక బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు, బిక్షపతి యాదవ్, నిజాంపేట కార్పొరేషన్ బిజెపి నాయకులు విజయలక్ష్మి సుబ్బారావు, సుమన్ రావు, డాక్టర్ రాజు, చక్రధర్, సుబ్బారావు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ వృఏత్తులకు సంబంధించిన మేధావులు, వివిధ అసోసియేషన్ ప్రెసిడెంట్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కదం తొక్కిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్



హయత్ నగర్, మేజర్ న్యూస్: జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో ఈడి ఆఫీస్ ను ముట్టడి చేసి, నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులను కేంద్ర పోలీసు బలగాలు అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల కుటుంబం పై మోడీ ప్రభుత్వం విషం చిమ్ముతూ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడి ఛార్జ్ షీట్ చేర్చడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి కేసులు పెట్టడం అప్రజాస్వామికం అంటూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మోడీ అధికార అహంకారంతో ప్రభుత్వ సంస్థలను నాశనం చేస్తూ స్వయం ప్రతిపత్తి గల సంస్థలను మోడీ తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ ఆ సంస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం కేవలం బిజెపి రాజకీయ స్వార్థమేనని, ఈడి, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసులు నమోదు చేస్తూ కాంగ్రెస్ నాయకుల గొంతు నొక్కడం సిగ్గుచేటన్నారు. త్వరలోనే మోడీ నిరంకుశ పరిపాలనకు ప్రజలు సరైన బుద్ధి చెబుతారని తెలిపారు.

# పిట్టల బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని పార్దీ వాడా ( పిట్టల బస్తీ ) లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యల కారణంగా చిన్నపాటి వర్షానికి డ్రైనేజీ లు పొంగి పొర్లుతున్నాయని, రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి డ్రైనేజీ విషయంలో ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని, పక్కన ప్లై ఓవర్ నుంచి తీసుకొని పోయి కృష్ణానగర్ పక్కన ఉన్న డ్రైన్స్ దగ్గర కల్పడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ బా.రా.స అధ్యక్షులు చింతల రవికుమార్, పార్టీ వాడ కాలనీ అధ్యక్షులు శక్తికిషోర్, బబ్లూ, అజయ్, రాజ్‌కిరణ్, మహేష్, లోకేష్, ఊర్వశి తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ అభివృద్ధే లక్ష్యం

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**




హయత్ నగర్, మేజర్ న్యూస్: డివిజన్ అభివృఏద్ధి తన లక్ష్యమని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శనివారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని టీ నగర్ కాలనీ రోడ్డు నెం.3లో సుమారు రూ.11 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీ.సీ రోడ్డు పనులను ఆయన కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యాన్ని దృఏష్టిలో పెట్టుకుని అభివృఏద్ధి పనులను చేపడుతున్నామన్నారు. సీసీ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన లెవెల్స్ సమకూర్చి భవిష్యత్తులో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా పనులు పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఇంకా డివిజన్లో మరో నాలుగు నుండి ఐదు నెలలులో టెండర్ అయ్యి మిగిలిన పెండింగ్ పనులుకు మరియు నూతనంగా చేపట్టబోయే సి.సి రోడ్డు,భూగర్భ డ్రైనేజీ మరియు కొన్ని పైలెట్ ప్రాజెక్టు కింద శాంక్షన్ అయినటువంటి పనులకు రూ.4 నుండి 5 కోట్ల వరకు నిధులు ప్రత్యేకంగా మేయర్, కమిషనర్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ స్వయంగా పరిశీలించి చేపట్టబోతున్న పనులను తొందర్లోనే శుభవార్త అందుకొని పనులను ప్రారంభించుకుంటామని కాలనీ సంక్షేమ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు ఎం.వి శ్రీనివాస రావు, భాస్కర్, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, నిరంజన్ రావు, యాదగిరి రెడ్డి, బీజేపీ నాయకులు కడారి యాదగిరి, ప్రమోద్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, నవీన్ రావు, శ్యాంసుందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటరమణ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి బిజెపి కట్టుబడి ఉంది

**మాజీ కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి**



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, స్థానికులు తమ దృఏష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృఏషి చేస్తున్నామని మాజీ కౌన్సిలర్ పీసరి బాలమణి కృఏష్ణారెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ డబల్ బెడ్రూమ్ ల నందు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి మాజీ కౌన్సిలర్ పీసరి బాలమణి కృఏష్ణారెడ్డి బోర్ల కోసం జనవరిలో ఇచ్చిన అభ్యర్థన మేరకు నూతనంగా 3 బోర్లు మంజూరు చేయించడం జరిగింది. శనివారం 10 లక్షల నిధులతో 3 బోర్లు వుంపు సెట్ తో కలిపి సాంక్షన్ అయ్యింది. ఈ సందర్బంగా కృఏష్ణారెడ్డి కాలనీ వాసులతో కలిసి బోర్లను ప్రారంభించారు. అనంతరం కాలనీవాసులు తమ సమస్యలను పరిష్కరించినందుకు కృఏష్ణారెడ్డికి కృఏతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏ మల్లేష్ యాదవ్ గోనె మల్లారెడ్డి, ఎంబరి ఆంజనేయులు,డి ప్రభాకర్ రెడ్డి, ఎన్ రోజా, జీ మోహన్ రెడ్డి, ఎం అతీష్ బాబు, తలారి బాలు, గణేష్ అలిమేలు, నాగమణి తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శాంతి సహనానికి ప్రతీక జైన మతం

**డాక్టర్ కోట నీలిమ**



అమీర్ పేట,మేజర్ న్యూస్:జైన మతం అనేది శాంతి,సహనం, మరియు దయ అనే ఆదర్శాలకు నిలువెత్తు ప్రతీక అని సనత్నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ అన్నారు.అమీర్ పేటలోని గురు గోవింద్ ప్లే గ్రౌండ్ లో జైన్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శంకేశ్వర్ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సనత్నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా.నీలిమ మాట్లాడుతూ సమాజానికి విలువలు ఎంతో అవసరమని,మన జీవన విధానంలో ధార్మికత,అధ్యాత్మికత ప్రధానమని వెల్లడించారు.ఈకార్యక్రమంలో జైన్ మత గురువులు ఆమెకు ఆశీర్వచనములు అందించారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఫాక్స్ సాగర్ నాలాపై స్టీల్ బ్రిడ్జి నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం

## -చిత్తశుద్ధి లేని ప్రజాప్రతినిధులు, అధికారులు

## -ఆకుల సతీష్ ముదిరాజ్



కొంపల్లి, మేజర్‌న్యూస్‌: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ షాపూర్ నుండి సుచిత్ర వెళ్లే పైప్‌లైన్ రోడ్‌లో, ఫాక్స్ సాగర్ నాలాపై స్టీల్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రజా ప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆకుల సతీష్, నల్ల జయశంకర్‌లు శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ మేరకు శనివారం జీహెచ్‌ఎంసీ కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఒక ఫిర్యాదు లేఖను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి 2021%-%22 సంవత్సరంలో రూ. 56 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారని, ఎస్‌ఎన్‌డీపీ ప్రాజెక్టు ద్వారా ఈ బ్రిడ్జి నిర్మిస్తామని గత ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మెల్యే కేపీ వివేకానంద హామీ ఇచ్చినప్పటికీ, నేటికి ఎలాంటి పనులు మొదలుపెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసమే ప్రజలను మోసం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఈ విషయంలో చిత్తశుద్ధి లేదని ఆకుల సతీష్ తీవ్రంగా విమర్శించారు. బ్రిడ్జి నిర్మాణంపై అనేకమార్లు కుత్బుల్లాపూర్ సర్కిల్, జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్‌లో ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు చొరవ చూపలేదని ఆయన ఆరోపించారు. బ్రిడ్జి నిర్మాణం విషయంలో తక్షణమే చర్యలు తీసుకోకపోతే జీహెచ్‌ఎంసీ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. వాహనదారులు ఉదయం, సాయంత్రం తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికే నిధులు మంజూరై ఉన్న నేపథ్యంలో, ఏప్రిల్ నెలలో టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి, వేసవి కాలంలో పనులు ప్రారంభించాలని ఆకుల సతీష్, నల్ల జయశంకర్‌లు డిమాండ్ చేశారు. తద్వారా వర్షాకాలానికి ముందు బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంటుందని, ఏప్రిల్ నెలలో టెండర్లు ఖరారు చేయకపోతే, మే మొదటి వారంలో జీహెచ్‌ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, శ్యామ్, కిరణ్ రెడ్డి, ఎల్లస్వామి, తేజ తదితరులు పాల్గొన్నారు.

## 'నేను చిందుల ఎల్లమ్మను' ఇంగ్లీష్ అనువాదం ఆవిష్కరణ



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 'నేను చిందుల ఎల్లమ్మను'-చిందు భాగవతమ్స్ ఆటోబయోగ్రఫీ ఆంగ్లపుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలో జరిగింది. రచయిత,సంపాదకత్వం డా.కే.ముత్యం తెలుగులో రాసిన ఈ పుస్తకాన్ని ముత్యం కూతురు కే.ప్రత్యూష యామిని ఇంగ్లీషులోకి అనువాదం చేసారు. ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యూషను అభినందించారు. మౌఖిక సాహిత్యం గొప్పదని అది ప్రజల జీవనవేదన నుండి సత్యాలుగా వెలువడుతుందని అన్నారు. తన తండ్రిరాసిన పుస్తకాన్ని తెలుగు నేర్చుకుని ఇంగ్లీషులోకి అనువాదం చేసిన ఘనత ప్రత్యూష యామినిదని ఆయన అభినందించారు.

# పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై దాడులను ఖండిస్తూ.. వీహెచ్ పీ, బీజేపీ నాయకుల నిరసన

**- పశ్చిమ బెంగాల్‌లో హిందువులకు రక్షణ కల్పించాలి : భేరి సునీతా రామ్ మోహన్ రెడ్డి**

**- తక్షణమే బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలి..వీ కే మహేష్ ముదిరాజ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులకు రక్షణ కల్పించాలని, అక్కడ హిందువులపై జరు గుతున్న మారణకాండను గుర్తించి తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్ పీ) తెలంగాణ ప్రాంత ఉపా ధ్యక్షురాలు భేరి సునీతా రామ్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ లో గత వారం రోజులుగా హిందువులపై జరుగుతు న్న దాడులను ఖండిస్తూ శనివారం మల్కాజి గిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట వీహెచ్ పీ, బీజేపీ నాయకు లు బైఠాయించి, ప్లకార్డులు చేతబూని పెద్ద ఎత్తున నినాదాలతో నిరసన ప్రదర్శన చేశా రు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షురాలు భేరి సునీ తా రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ముర్షి దాబాద్ పరిసర ప్రాంతాలలో హిందువులను లక్ష్యంగా చేసుకుని మతం పేరుతో ఉగ్రవాద సానుభూతి పరులు మారణకాండ చేస్తుంటే, అక్కడి ముఖ్యమంత్రి మమత బెనర్జీ నాయ కత్వంలోని ప్రభుత్వం చూస్తూ మౌనంగా ఉండటం గమనిస్తే, మైనారిటీ నేతల ప్రాపకం కోసమే హిందువులను బలిచేస్తున్నట్లుందని అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే బెంగాల్ లో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ...పశ్చిమ బెంగాల్ లో శాంతి భద్రతకు విఘాతం ఏర్పడిందని ఆందోళన వెలిబుచ్చారు. హిందువులను టార్గెట్ గా చేసుకుని కొందరు ఉగ్రమూఖలు దాడులు చేస్తున్నాయని, అక్కడి ముఖ్య మంత్రే దాడులను ప్రోత్సహించే విధంగా మాట్లాడటం శోచనీయమన్నారు. మల్కాజి గిరి కార్పొరేటర్ శ్రవణ్, మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడు తూ...పశ్చిమ బెంగాల్ లో హిందువులపై దాడులకు పురికొల్పడటం హేయమైన చర్య అన్నారు. తక్షణమే ప్రభుత్వాన్ని భర్త్ రఫ్ చేసి, రాష్ట్రపతి పాలన విధించాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత గోరక్ష సభ్యులు శివానంద్, జిల్లా కార్య దర్శి రజినీకాంత్, సహ కార్యదర్శులు రాజి రెడ్డి, గోపాల్ చారి, గోరక్షా ప్రముఖ్ బాలాజీ, మణిమాల, మాతృశక్తి సంయోజిక పశ్యంతి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్య లు దొమ్మాటి సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు ప్రియతం రామకృష్ణ, శ్రీనివాస్ ముదిరా జ్, సోమశ్రీనివాస్,బక్క నాగరాజు, జై శ్రీరాం కిరణ్, మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగదీష్ గౌడ్, ధనుంజయ, వెంక టేష్ ముదిరాజ్,భజరంగ్ దళ్ అఖిల్, హిందూ సంఘాల నేతలు పాల్గొన్నారు.



## హిందువులకు రక్షణ కల్పించాలి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 19): హిందువులకు రక్షణ కల్పించాలని ప్రాంత సహ కార్యదర్శి చింతల వెంకన్న, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాస్ , బల్వంత్ రెడ్డి వెంకట్ రెడ్డిలు అన్నారు.శనివారం హిందువులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ రంగారెడ్డి జిల్లా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ బిజెపి బిజెవైఎం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వక్ఫ్ చట్టం అమలు చేసిన తర్వాత ముస్లిం మైనార్టీలు కావాలని పశ్చిమ బెంగాల్ ,తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రక్షణ లేకుండా పోతుందని భయంతోనే ప్రాణాలను గుప్పిటిల్లో పెట్టుకోని బతుకుతున్నారని అన్నారు.హిందువుల రక్షణ కోసం ప్రతి ఒక్కరు కలసి రావలని తెలిపారు.

## చిత్రపురి కాలనీలో అవినీతిపై విచారణ జరపాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్: : చిత్రపురి కాలనీలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేసి న్యాయం చేయాలని నవోదయం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జి శివ శంకర్ పటేల్ డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద చిత్రపురి 3000 కోట్ల స్కేమ్ లో విచారణ చేసి బాధితులకు న్యాయం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నవోదయం పార్టీ , ప్రజాసంఘాలు ప్రతిపక్షాలు, చిత్రపురి సాధన సమితి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో చలో ఇందిరా పార్క్ కార్యక్రమంలో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవోదయం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జి శివశంకర్ పటేల్, చిత్రపురి సాధన సమితి నేతలు కస్తూరి శ్రీనివాస్ తదితరులు హాజరై మాట్లాడారు. కోర్టు ఆర్డర్స్ ను పాటించకుండా కోఆపరేటివ్ అధికారులు చిత్రపురి కమిటీతో కుమ్మక్క అయి పేద సినీ కార్మికుల ను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అవినీతి కమిటీని వెంటనే సస్పెండ్ చేసి అడ హక్ కమిటీ వేసి విజిలెన్స్ అండ్ ఇన్ ఫోర్స్ మెంట్ ఎంక్వయిరీ చేయాలని పేద సినిమా కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.భద్ర రమేష్ బాబు రవీందర్ హేమ లలిత సత్య శ్రీనివాస్ శీను అంజెద్ పాషా పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

## వేలాదిగా తరలివచ్చిన క్రైస్తవులు




చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ లో జరిగిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి నగరవ్యాప్తంగానున్న వివిధ నియోజకవర్గాల నుంచి వేలాదిగా క్రైస్తవులు పాల్గొన్నారు, ఓల్డ్ సిటీ చార్జెస్ కన్వీనర్ అరవింద్ బుర్రగల్ల ఆనందం ఆధ్వర్యంలో బహదూర్పురా, చంద్రాయన్ గుట్ట, గోషామాయిల్, కార్వాన్, చార్మినార్, యకత్పురా, రాజేందర్ నగర్, ఖైరతాబాద్ తదితర నియోజకవర్గం క్రైస్తవులు పెద్ద సికింద్రాబాద్ నుంచి ఆబిడ్స్ లోని సెయింట్ జార్జ్ స్కూల్ కొరకు ర్యాలీగా పాటలు పాడుతూ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దివాకర్ దర్శన్ సుధాకర్ ఆనంద్ కుమార్ తో పాటు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

IN THE COURT OF HON'BLE IIIrd ADDITIONAL JUNIOR CIVIL JUDGE- CUM - IIIrd ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS,MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
OS No. 304 of 2025
Between:
Gunagantla@Nagelli Suvarna And 2 Others & 2 Others ...Plaintiffs
And
The Tahasildar, Keesara Mandal, and Another ...Defendants
To,
To Whom So Ever It May Concern (All Concerned )
SUMMON/NOTICE
Please take notice that the above said Original Suit to declare the Plaintiffs as Legal Heirs to Late NAGELLI PADMA RAO. The above case was posted to 05-05-2025. In case has any right or any interest to Objections or Claims they may appear before the Hon'ble Court on 05-05-2025, at 10:30 Am, either in person or through Advocate with all documentary evidence in support of their claim or objection failing which the matter will be decided by The Hon'ble Court in accordance with law.
/ / BY ORDER OF THE COURT / /
CHALLA SRINIVAS
ADVOCATE
Office at - # R-608, Rajapushpa The Retreat, Gandipet Main Road, Kokapet, Gandipet Mandal, R.R.Dist, Telangana -500075.
Mobile: 9642184863

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, R.R DISTRICT, AT:HAYATH NAGAR
O.S. No. 243 OF 2025
BETWEEN :
Smt.Kowkuntla Bagyamma ...Plaintiffs
AND
ALL Concerned ...Defendants
PUBLIC NOTICE
TO
ALL CONCERNED (GENERAL PUBLIC)
The general public is hereby informed that the plaintiffs have filed the above suit to declare them as Legal Heirs of Late Kowkuntla Narsimha Reddy S/o K.Veera Reddy to succeed the scheduled properties
SUIT SCHEDULE -A PROPERTY
All the Residential open Plot No.2(Southern Part) admeasuring 66.78 Square Yards in Sy.No.185 &186 (Parts) situated at Bhagh Hayath Nagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District under Ward No.4, Block No.9,of GHMC,Hayathnagar Circle under Sub District Hayathnagar and bounded by: North: Northern portion of the plot No.12, South:25 feet wide Road, East: Plot No.1, West: 25 feet wide Road.
SUIT SCHEDULE -B PROPERTY
All the Residential Southern Portion of residential open Plot No. 30(Eastern Part) Admeasuring 30 Square Yards In Sy.No.183 situated at Bhagh Hayath Nagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District under Ward No.4,Block No.9,of GHMC, Hayathnagar Circle under Sub District Hayathnagar and bounded by: North:25 feet Wide Road, South:Plot No.31, East:Existing Road, West:West Portion of East Part of Plot No.30 (Eastern Part)
The said suit is posted to 02/05/2025 for appearance, counter and hearing. Therefore, if anyone has any objection/interest/claim in the above suit subject matter, such person(s) is/are hereby informed through this public notice to appear before the above Hon'ble Court on 02/05/2025 at 10.30 am either in person or through counsel in the above suit to put forward their objection / claim, failing which the suit will be heard and decided ex-parte.
// BY ORDER OF THE HON'BLE COURT //
V.M.KRISHNA REDDY
(Counsel for Plaintiffs)
Chambers of Lawyers Collective
Plot No. 21/N/E, Road No. 6, RTC Colony, Chintalkunta Check Post, L B Nagar, R R District Cell: 93911016528

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL- CUM- III ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P. No. 1059 OF 2023
Between:-
Amgoth Shankar Naik & others ... Petitioners
AND
Badaragama Raju and others ...Respondents
To,
1.Badaragama Raju S/O Badaragama Laxman Occ: owner of the Crime Vehicle permanently residing at R/o H NO.1-64/A, Anathasagar village, Narayankhed Mandal,Sanga Reddy district, presently residing at R/O H-No.3-104/ 55,Goutham Nagar Pantancheru, Sanga Reddy district, R1
3.Gandla Ganeshwar S/o Gandla Ramulu@ Ramakrishna Aged about: 22 years, Occ: Private Job, R/o Mangalpet Village, Narayankhed Mandal, Sangareddy ...R3
NOTICE
Please take notice that the above O.P. is filed against you and others for grant of compensation and the above case is posted for your appearance on 24-04-2025 at 10:30 a.m. in person or by an Advocate, failing which the case will be decided on merits in your absence.
// BY ORDER OF THE COURT //
K. Hanmandlu, K. Bharat Kumar, Advocates,
#6-3-354/8/6, Hindinagar, Panjagutta, Hyderabad - 500082,
Cell: 9848367642
Counsel for the Petitioners

# పార్క్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం : కొలన్ శ్రీనివాసరెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : మౌలిక వసతుల కల్పనలో తులసీ రెడ్డి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని, అలాగే పార్క్ ను కూడా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని కొలన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, కాలనీ వ్యవస్థాపకులు కొలన్ శ్రీనివాసరెడ్డిలు కొలన్ తులసీ రెడ్డి కాలనీ పార్క్ ను పరిశీలించారు. ఈ సందర్బంగా పార్క్ లో కావాల్సిన వసతులు గురించి, కాలనీలో రోడ్ల గురించి శ్రీనివాసరెడ్డి కమీషనర్ కు వివరించి వెంటనే అభివృాఎద్ధి పనులు చేపట్టవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్వరమే పార్క్ లో అత్యవసరమైన వాకింగ్ ట్రాక్ ను పునరుద్ధరణ చేపడతామని, అలానే వాలీబాల్ కోర్టులేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు ఆడుకునేందుకు అనువైన స్థలం చూసి కోర్టు రెడీ చేస్తామని తెలిపారు. కాలనీలో పిల్లలకు ముఖ్యంగా మహిళలకు ఉపయోగపడే బస్తీ ధవాఖానాను ఏర్పాటు చేయాలని, ఎంట్రన్స్ లో గల ఓపెన్ జిమ్ వద్ద లైటింగ్ లేక చీకటిగా ఉందని అక్కడ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. నిరుపయోగంగా ఉన్న వాష్ రూమ్స్ కు నీటి సప్లై పార్క్ లోకి ఒక మంజీర వాటర్ కనెక్షన్ ఇవ్వాలని ప్రజలకు కాలనీవాసులకు అవసరమైన ఈ వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని సంభందించిన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య (నాని), కాలనీ ప్రెసిడెంట్ కోయన రామకృాఎష్ణ, సీనియర్ సిటిజన్స్ కృాఎష్ణారెడ్డి, దుర్గాప్రసాద్, లక్ష్మణరావు, సీనియర్ సిటిజన్స్ మెంబర్ లక్ష్మణరావు, కొలన్ తులసీ రెడ్డి కాలనీ, పార్క్ అసోసియేషన్ సభ్యులు శుధీర్ వర్మ, కాకర్ల ధర్మతేజ, గోపికృాఎష్ణ, బ్రహ్మారెడ్డి, పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు. అనంతరం పక్క కాలనీ బాలాజిహిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మి చిరంజీవి, సభ్యులు మౌళేశ్వరరావు, అక్బర్,సతీష్ బాబు, సురేష్, శివప్రసాదు, హరి తదితరులు విచ్చేసి కాలనీ నుంచి ఇందిరమ్మ ఇళ్ళ వరకు మొన్న జరిగిన హైడ్రా కూల్చివేతల వల్ల రోడ్డుకి అడ్డంగా పడిన చెత్తను తొలిగించి వాహనదారుల ఇబ్బందులను తీర్చాలని కమీషనర్ కు, కొలన్ శ్రీనివాస్ రెడ్డికి వినతీ పత్రం అందచెయటం జరిగింది.

# మల్కాజిగిరిలో 'రన్ ఫర్ జీసస్ ర్యాలీ'...!





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గుడ్ ఫ్రైడే మరుసటి రోజు క్రైస్తవ సోదరులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు నేరేడ్ మెట్ చౌరస్తా నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ చర్చి పాస్టర్లు రాజు, జాన్ పాల్ జోసఫ్ బెన్హర్ సత్తయ్య, దాస్, సంజీవ్,రాము, కాంతి కుమార్, సిద్దు, యోనా పవన్, కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీని యర్ నాయకులు బీ కే శ్రీనివాస్, పిట్టల శ్రీని వాస్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు సంజీవ రావు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# చేనేత వస్త్రాలు ధరించి నేతన్నలను కష్టాల నుండి విముక్తి చేద్దాం

- వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్
- అందమైన చేనేత వసాత్రలు - మురిపించే హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు
- ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ఎక్స్‌పోలో
- వినియోగదారులకు అందుబాటు ధరల్లో



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను ఇనుమడింప చేసే చేనేత వస్త్రాలు అంటే అందరికి ఎంతో మక్కువ. అందానికి అందంతో పాటు దర్జాను అందించే వస్త్రాలను తయారు చేస్తున్న నేతన్నల ఉత్పత్తులను ఆదరించడం ద్వారా వారి వృత్తిని ప్రోత్సహించడంతో పాటు వారి కళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఇప్పటికే పాలక ప్రభుత్వాలు చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించాల్సిన అవసరం ఉందంటు ప్రచారాలు చేస్తు ప్రోత్సహిస్తున్నాయి. అందులో భాగమైన హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఆదరించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు ఆకాంక్షించారు. వనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రహదారిలోని వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులు, వ స్త్రాభిమానుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించి ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్న చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను కొనుగోలు చేసి కళాకారులను ప్రోత్సహించాలని వారు కోరారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనర్ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ శారీస్, డిజైనర్ బ్లౌజెస్, లక్నో చికాన్, బనారస్ శారీస్, ఖాదీ



మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు అందుబాటులో ఉన్నాయని కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు అక్బర్ అలీ, గంగాధర్‌లు తెలిపారు.

# పెండింగ్ పనులపై కార్పొరేటర్ సమీక్ష సమావేశం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివివిధ కాలనీలలో ఉన్న పెండింగ్ పనులపై శనివారం కార్పొరేట ర్ శ్రవణ్, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శివపురిలోని తన కార్యాల యంలో జిహెచ్ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో , కార్పొరేటర్ మాట్లాడారు. డివిజన్ లో ఇంకా పెండింగ్ లో ఉన్న పను లు, వింటర్ యాక్షన్ ప్లాన్ పై ఆయన చర్చించారు. బాల సరస్వతి నగర్, వెస్ట్ శ్రీకృాఎష్ణ నగర్, విష్ణుపురి గౌతమి స్కూల్ వద్ద నాలా పనులు వేగవంతం చేయాలని ఆయన, అధికారులకు సూచించారు. వర్షాకాలంలో బస్తీలు, కాలనీలు ముంపుకు గురి కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన, అధికారులను కోరారు. ఎక్కడైనా నాలాలకు ఫెన్సింగ్ లేకుండా ఓపెన్ గా ప్రమాదకరంగా ఉంటే, ప్రజలు వెంటనే తన దృాఎష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు. సఫిల్ గూడ చెరు వులో గుర్రవుడెక్క తీసి వేతకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో ముకుంద జ్యువెలర్స్ షో రూమ్

# ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని గంగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డితో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గంగారంలో ముకుంద జ్యువెలర్స్ షో రూమ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని , ప్రజలకు కావాల్సిన అన్ని రకాల నగలు అందుబాటులో సరమైన ధరలకు లభించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నగలు లభించడం గొప్ప విషయం అని, వినియోగదారులు దేవుళ్ళతో సమానము కావున వారి అభిరుచికి తగ్గట్టు వారి మన్ననలు పొంది జ్యువెలర్స్ రంగంలో దినదీనాభివృాఎద్ధి చెంది మార్కెట్ లో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని నిర్వాహకులను అభిలాషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా కొనసాగుతున్న శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృాఎతీయ వార్షికోత్సవ వేడుకలకు కన్నుల పండువగ కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘూవేంద్రరావులు ముఖ్య అతిధులుగా హాజరై ఆ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ దేవదేవుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ప్రసాద్ రాయుడు, విజయ్, చౌదరి, సురేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు

- కేకులు కట్ చేసి పండ్లు స్వీట్లు పంపిణీ - రక్తదానం చేసిన అభిమానులు కార్యకర్తలు -నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలి -నిబద్ధత కలిగిన నాయకుడు రాజేశ్వరరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు.. ఎంపి ఈటల రాజేందర్ -ప్రజలకు సేవ చేయడమే నిజమైన శుభాకాంక్షలు.. ఎంపీ ఈటల







కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిబద్ధత కలిగిన నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు అని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు తనయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు శనివారం వారి నివాసం వద్ద వారి అభిమానులు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ పాల్గొని రాజేశ్వరరావు ను శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావ స్థానిక జర్నలిస్టులకు సంక్షేమ నిధి కోటి రూపాయలు ప్రకటించారు. తన పుట్టినరోజు సందర్భంగా 25 లక్షల రూపాయలు చెక్కు ఈటల రాజేందర్ చేతుల మీదుగా జర్నలిస్టులకు రాజేశ్వరరావు అందజేశారు. తదనంతరం రాజేశ్వరరావు జన్మదిన పురస్కరించుకొని కూకట్ పల్లి స్వచ్ఛభారత్ కన్వీనర్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి దుప్పట్లు అందజేశారు. అమోర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య పరీక్ష రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేటువంటి దాతలను అభినందించారు. పేద మధ్యతరగతి నిరుపేద మహిళలకు టైలరింగ్ లో శిక్షణ పొందినటువంటి మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు పేద మహిళలకు నిరుపేదలకు అండగా నిలుస్తూ నాయకుడిగా అందరివాడుగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు. ఆ భగవంతుడు రాజేశ్వరరావుకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారి కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ నాయకుల వలే సేవలు అందించేందుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. సమాజానికి సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. ప్రజా సేవకుడిగా నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేయలన్నారు. అదేవిధంగా విఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్ కోసం అనేక నినాదంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, జర్నలిస్టులు, జిహెచ్ఎంసి సిబ్బంది, విఎన్ఆర్ , విఆర్ఆర్ అభిమాన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలి

-21న తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ -తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్ పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 21 న సికింద్రాబాద్ లోని సీతాఫల్మండి, జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉద్యమకారులతో కలిసి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం గర్హనీయమన్నారు. ఉద్యమకారుల గుర్తింపుకు కమిటీని ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు జారీ , తెలంగాణ సాంస్కృతిక విభాగంలో కళాకారులకి వెయ్యి ఉద్యోగాల కల్పన, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, సంక్షేమ పథకాలలో 20% కేటాయింపు, విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. మార్వాడీల ఆధిపత్యాన్ని తగ్గించి , తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ సినిమా ,విద్యా పాలసీలను సీమాంధ్ర ఆధిపత్యాన్ని తగ్గించేందుకు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ హామీలను వచ్చే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 లోపు నెరవేర్చాలని ఆయన కోరారు. లేకుంటే తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించాల్సి ఉంటుందని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు వీరస్వామి, గగన్ కుమార్, జ్యోతి రెడ్డి, జానకి రెడ్డి ,మల్లూరు అనిల్, కొంతం యాదిరెడ్డి, ఇంద్ర కుమార్, జగన్ యాదవ్, పుట్నాల కృష్ణా, నరేంద్ర గౌడ్, రాంబాబు, ఆర్కే భూపాల్ ,కిరణ్ కుమార్ ,శ్యామల ,శివకుమార్ నేత, చంద్రశేఖర్, జగన్ ,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం అభినందనీయం : ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అవసరమైన రక్తాన్ని దానం చేయడం అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తలు తెలిపారు. తలసేమియా వ్యాధి గ్రహస్తుల అవసరం మేరకు ఐవిఎఫ్ యూత్ విభాగం జగద్గిరిగుట్ట ఐ వి ఎఫ్ అధ్యక్షుడు కాపర్తి నాగరాజు ఆధ్వర్యంలో కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ డివిజన్ లోని మాధవరం కాలనీ కమ్యూనిటీ హాల్లో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం రక్త దాతలను ప్రశంసా పత్రం, మెమోంటో లను అందిస్తూ అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాధవరం రాజాదేవి రంగారావు, అవొప మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వందనపు శిల్ప, సీనియర్ నేతలు నాయినేని చంద్రకాంత్ రావు, ఆర్యవైశ్య ప్రముఖులు ప్రవీణ్ కుమార్, రమేష్ గుప్త, ఐ విఎఫ్ రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షుడు కట్ట రవికుమార్, అవొప మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు , పబ్బా నరేష్ కుమార్, వేణు లతో పాటుగా అవొప, ఐవిఎఫ్ సభ్యులు స్థానిక నేతలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గిరిజన సమాఖ్య మహసభల కరపత్రం ఆవిష్కరణ



జవహర్ నగర్, మేజర్న్యూస్ః ఈనెల 25న జవహర్ నగర్లోని గిరిప్రసాద్నగర్లో నిర్వహించే తెలంగాణ గిరిజన సమాఖ్య మహసభను విజయంతం చేయలని తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ఇంచార్జి తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సమాఖ్య మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా మహసభల కరపత్రాన్ని శనివారం జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లో జిల్లా అధ్యక్షురాలు శ్యామలత, కార్యదర్శి స్వరూప నాయక్లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో గిరిజన హక్కులు, అభివృద్ధి కోసం గిరిజన సమాఖ్య నిరంతరంగా పోరాడుతుందన్నారు. జిల్లా మహసభలకు గిరిజనులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ గిరిప్రసాద్ కార్యదర్శి మోతే రాజేశ్వరి, పద్మమ్మ, లావణ్య, రేణుక, అమృతమ్మ, దోసకాయల సత్తమ్మ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అపార్టుమెంట్లలో కనీస వసతులు కల్పించాలని గుల్ మెహర్ రెసిడెన్సీ వాసుల ధర్నా



కాప్రా, మేజర్ న్యూస్ :అపార్టుమెంట్లలో అన్ని మౌళిక వసతులు కల్పిస్తామని నమ్మించి మోడీ బిల్డర్స్ మోసం చేశారంటూ హైదరాబాద్ కాప్రా సర్కిల్ పరిధిలోని గుల్ మెహర్ రెసిడెన్సీ వాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా నెలల తరబడి సరైన వసతులు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నా బిల్డర్స్ పట్టించుకోవటం లేదని గుల్ మెహర్ రెసిడెన్సీ ఎదుట ప్లాకార్డులు చేత పట్టి ధర్నానిర్వహించారు. గెటెడ్ కమ్యూనిటీ, అన్ని హంగులంటూ ఆర్భటపు ప్రకటనలు చూసి ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం 8 బ్లాకులకు కలిసి 7 బోర్లున్నాయనీ, మంజీరావాటర్, పార్కింగ్ సౌకర్యాలు, లిఫ్ట వసతి కల్పిస్తామని బిల్డర్ మోసం చేరని అన్నారు.కేవలం ఒకే బోరుతో అన్ని బ్లాకులకు నీటిని సరఫరా చేస్తున్నారని అన్నారు.చాలీచాలని నీటితో, విద్యుత్, పార్కింగ్ సమస్యలతో నిత్యం సతమతమౌతున్నామని అన్నారు. ఏంటని ప్రశ్నిస్తే బెధిరింపులకు పాల్పడుతూ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.ఎన్నో ఆశలతో సొంతింటి కళ నెరవేర్చుకున్నామనే ఆనందం కూడ లేకుండా పోతుందని, రిటైర్మెంట్ తో వచ్చిన డబ్బులతో ఇక్కడ ప్లాటు కొనుగొలు చేసి ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని పలువురు వృద్ధులు కంటతడి పెడుతున్నారు. పార్కింగ్ స్థలంలో డ్రైనేజీ, వర్షం నీరు నిలవడం, తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని, లిఫ్ట ఎప్పుడు పనిచేస్తుందో తెలియని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా నాసీ రకంతో నిర్మాణపు పనులు చేపట్టారనీ భవనం పెచ్చులూడి పోతున్నాయనీ సదరు బిల్డరుకు చెప్పినా పట్టించుకోవటం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు సరైన వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఫ్లాటు యజమానులు కోరుతున్నారు. ఇక్కడి రెసిడెన్సీలో 8 బ్లాకుల్లో 340 ఫ్లాట్లు ఉండగా ప్రస్తుతం 225 ఫ్లాట్లలో యజమానులు నానా ఇక్కట్లకు గురవుతున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దుంబాల సత్తయ్య



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారులు దుంబాల సత్తయ్య కు ఇటీవల 'దళితరత్న అవార్డు' లభించింది. దళితుల సంక్షేమానికి తాను చేస్తున్న సేవల ను గుర్తించి, తనకు దళితరత్న అవార్డు ఇచ్చి నందుకు శనివారం ఆయన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను, ఎమ్మెల్యే అభి నందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత రావుల అంజయ్య, మౌలాలి డివిజన్ ఉపాధ్యక్షుడు బుద్ది నర్సింగ్ రావు, మైనారిటీ నేత నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 3న నల్గొండ టౌన్‌లో ఆప్ ముఖ్యకార్యకర్తల సదస్సు

## - ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నల్గొండ టౌన్ లో మే 3న జరిగే ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్యకార్యకర్తల సదస్సును విజయవంతం చేయాలనీ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆప్ నేతలు బుర్ర రాములు గౌడ్, ఎండి. మజీద్, డా. అన్సారీ, జావీద్ షరీఫ్, అద్దంకి రవీందర్, దర్శనం రమేష్, అబ్దుల్ ముఖ్తధీర్, అఫ్సర్ సలాం, మోమిన్, శివాజీ, కుత్బొద్దీన్, రాజమల్లయ్య, అజీమ్ బేగ్, షాబాజ్, నాగార్జున, జి. అంజన్న, ధర్మేంద్ర తివారి, కొడంగల్ శ్రీనివాస్ లతోకలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆప్ రాష్ట్ర స్థాయి ముఖ్యకార్యకర్తల సదస్సు గోడ పత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆప్ పోటీ చేస్తుందని, ఈ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో లోని అన్ని జిల్లాల్లో ఆప్ ను బలోపేతం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం, తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగే సంపూర్ణ రాజకీయ వాతావరణం స్థాపించేందుకు ఈ సదస్సులో చర్చిస్తామని తెలిపారు. లౌకిక, ప్రజాస్వామ్య శక్తిగా ఆప్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు సమాయత్తం అవుతుందని అందులో భాగమే ఈ సదస్సు ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సదస్సుకు ఆప్ తెలంగాణ రాష్ట్ర బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే దిలీప్ పాండే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని, ప్రతి ఆప్ క్రియాశీల కార్యకర్త ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు.

## సినాప్స్ వార్షికోత్సవంలో దిల్ సుఖ్ నగర్ నారాయణ ఒలంపియాడ్ విజేతలకు సత్కారం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్ర రాజధానిలోని రవీంద్రభారతిలో శనివారం నిర్వహించిన సినాప్స్ విద్యార్థుల మండలి రెండో వార్షికోత్సవం శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన నారాయణ దిల్సుఖ్నగర్ బ్రాంచ్కు చెందిన విద్యార్థులు కె. భువనక్యాతి, యం. శాన్వి, ఓ. ప్రితి అనురాగ్, షేక్ మహమ్మద్ జైద్, ఉమైమా ఫాతిమ ఫసిల్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వీరు సాధించిన విజయాలను గుర్తించి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. సి.యస్. కృష్ణ ప్రసాదరావు, పి. మురళీకృష్ణ, యం. రామేశ్వరరావు విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. విద్యార్థులు చేస్తున్న కృషిని ప్రశంసించిన వారు, ఇటువంటి కార్యక్రమాలు యువతలో నూతనోత్సాహాన్ని రేకెత్తిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో జియం. గోపాలరెడ్డి, ఎ.జి.యం. హేమంబర్, ఆర్.ఐ. రవిప్రసాద్, ప్రిన్సి పాల్ కృష్ణవేణి, ఆర్.డి.లు శివరంజని, మహేశ్వరి, మీనా, కోఆర్డినేటర్లు శరత్ కుమార్, గాయత్రి, శిరీష పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

### వరదనీటి కాలువ నిర్మాణ పనులపై

## ఎస్ఎన్‌డిపి అధికారులతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్ష



మియాపూర్ మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులు పరిసర ప్రాంత కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు మార్పులు చేర్పులపై గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఎస్ ఎన్ డిపి చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు , సంబంధిత అధికారులతో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎఫ్సీఐ వీడియో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు శనివారం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఎస్ ఎన్ డిపి అధికారులతో గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన వరద నీటి కాలువ నిర్మాణ పనుల మార్పు చేర్పుల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, గుర్నాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు చేపట్టినటువంటి వరద నీటి కాల్వ నిర్మాణ పనులను, పరిసర ప్రాంతా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు వరద నీటి కాలువ నిర్మాణం పై అధికారులతో కలిసి సమావేశం నిర్వహించిన అనంతరం మార్పు చేర్పులు చేయడం జరిగింది అని, వరద నీటి కాలువ నిర్మాణం మార్పులు చేర్పులపై అధికారులు సానుకూలంగా స్పందించడం జరిగింది, అని త్వరలోనే వరద నీటి కాలువ నిర్మాణం పనులను వున ప్రారంభించిన పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలపడం జరిగింది, కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు డి ఈ వాసిధర్, ఎఈ వెంకటేష్ కాలనీ వాసులు, రవీందర్ రెడ్డి, సమ్మెట ప్రసాద్, సుప్రజ, ఉమాకిషన్, జగన్, వెంకట్, సీతారాం శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట్ డివిజన్‌లో గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బిజెపి పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ ఇంటికి బీజేపీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చేరవేయాలనే లక్ష్యం.చంపాపేట్ ఓల్డ్ విలేజ్ గాంధీ స్టాచు చౌరస్తాలో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.చంపాపేట్ డివిజన్ పరిధిలో కాలనీ నందు శివాలయం దేవాలయంలో పరిసర ప్రాంగణాలలో శుద్ధి కార్యక్రమం చేపట్టారు.చంపాపేట్ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు పరిశీలన మరియు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.చంపాపేట్ డివిజన్ పరిధిలో సుల్తాన్ ఆల్వా బస్తీ దౌఖానా సందర్శించి రోగులకు అందుబాటులో ఉండే సౌకర్యాలను ఆకస్మికంగా తనిఖీ చేసి బస్తి దవాఖానా సిబ్బందితో అక్కడి సమస్యలు పై చర్చించారు. ఎమర్జెన్సీ విధించిన కాలంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్త అనిల్ , సుశీల్ , అరెస్ట్ అయిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ఈరోజు వారికి చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపాపేట్ మహిళా అధ్యక్షురాలు రజిత, మహిళా నాయకురాలు శైలజ, శ్రీ నిధి, బిజెపి సీనియర్ నాయకులు సుంకరి రమేష్ గౌడ్, తిరుపతి, యోగిరాజ్, జగదీశ్వర్ రెడ్డి, రాంపురం శ్రీనివాస్, గూడూరు అవినాష్ రెడ్డి, గాజుల శేఖర్, భానుక రమేష్, రాజేష్, డిల్లీ వెంకటేష్, శ్రీకాంత్, కోయలకొండ సందీప్, అంజి, కళ్యాణ్, విష్ణు, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, జి.ఎస్.కే సాయి, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత 'రాపోలు భాస్కర్' కన్నుమూత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ని మౌలాలి డివిజన్ పీబీ కాలనీకి చెందిన టీడీపీ నాయ కుడు రాపోలు గ్రిటన్ భాస్కర్ గుండెపోటు తో గురువారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. మృతునికి భార్య, ఒక కూతురు ఉన్నారు. విదేశాల్లో ఉన్న ఆయన కుమార్తె శనివారం రావడంతో తిరుమలగిరిలోని క్రైస్తవ శ్మశాన వాటికలో వారి సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరిగాయి. మృతుని పార్థీవ దేహాన్ని తెలుగుదేశం పార్టీ మల్కాజి గిరి అసెంబ్లీ కోఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి, నాయకులు అచ్యుత చారి దర్శించుకుని, పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబీకుల ను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ. ..రాపోలు భాస్కర్ మృతి బాధాకరమన్నారు. 33 సంవత్సరాలుగా టీడీపీలో పని చేశారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కుటుంబ సభ్యులు శాంత, బిందు, చేతన్, ఎడ్విన్, సమర్పిమరియు కాలనీవాసులు ప్రభాకర్ రెడ్డి, కేశవరావు, మల్లేశ్వరరావు, వెంకటరమణ, రామచంద్రరావు, అమర్, నరేష్, రమేష్, బీరప్ప, సందియ తదితరులు పాల్గొన్నారు

## స్వామి వారి రాకతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న ఆలయ ప్రాంగణం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ కాకతీయ కాలనీలో నెలకొన్న శ్రీ మహాగణపతి మరియు శ్రీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి శ్రీశైల పీఠ జగద్గురువులు శ్రీమద్ సూర్య సింహాసనాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ డాక్టర్ చిన్న సిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహా స్వాములవారు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆలయ పాలకమండలి సాదరంగా స్వాముల వారికి స్వాగతం పలికారు.స్వాముల వారి రాకతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా స్వాములవారు ఆలయానికి విచ్చేసిన భక్తులను ఉద్దేశించి మహా సూక్తులను వినిపించారు. కార్యక్రమంలో శ్రీ మహాగణపతి మరియు శ్రీ పోచమ్మ దేవాలయముల ట్రస్ట్ ఆలయ కమిటీ చైర్మన్ సిహెచ్ కె మల్లేశ్వరరావు, సభ్యులు కృష్ణారెడ్డి ,యాదగిరి, జ్ఞానేశ్వర్ లు, నాగేశ్వరరావు, రమేష్ కాలనీ అధ్యక్షులు రఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ముఖ ద్వారం నిర్మాణానికి భూమిపూజ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ మెయిన్ రోడ్డులోని గణేష్ ఎలక్ట్రికల్ షాప్ కూడలి వద్ద బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందరెడ్డి తన స్వంత నిధులతో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ ముఖ ద్వారం నిర్మాణం కోసం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ చైర్మన్ సోమిరెడ్డి, సెక్రటరీ జానకిరామరావు, ఎస్‌కెడినగర్ కాలనీ కన్వీనర్ పుల్లారెడ్డి, గౌరవాధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, రఘురామ్‌నేత, సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, సెక్రటరీ దన్‌రాజ్, శ్రీ రామ్‌నగర్ కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్‌లో 'రెసోనెన్స్' చారిత్రాత్మక విజయం

## విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సత్కారం







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆల్ ఇండియా జేఈఈ మెయిన్ 2025లో హైదరాబాద్ లోని 'రెసోనెన్స్' జూనియర్ కళాశాలల విద్యార్థులు చారిత్రాత్మక విజయం సాధించారు. మాదాపూర్ లో గల రెసోనెన్స్ స్కూల్ విజ్డమ్ క్యాంపస్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను రెసోనెన్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జరిగిన ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో అద్భుత విజయం సాధించడం రెసోనెన్స్ ప్రతిభ మరోసారి నిరూపితమైందన్నారు. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్, ఇతర మెడికల్ ప్రవేశ పరీక్షల్లో అగ్రశ్రేణి ర్యాంకులు సాధించడంలో ముందంజలో ఉన్నామన్నారు. రెసోనెన్స్ విద్యార్థి అర్చిస్మాన్ 295/300 స్కోర్ చేయడంతో ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా ర్యాంక్ 13 వచ్చిందన్నారు. హైదరాబాద్ రెసోనెన్స్ జూనియర్ కళాశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో 100 పర్సెంటైల్ సాధించారన్నారు. 57 మంది విద్యార్థులు 99 పర్సెంటైల్ పైగా మార్కులు సాధించారన్నారు. మొత్తం 285 మంది విద్యార్థులు విభిన్న సబ్జెక్టుల్లో 99 పర్సెంటైల్ పైగా వచ్చాయన్నారు. రెసోనెన్స్ హైదరాబాద్ విద్యార్థులు ఈ సంవత్సరం జేఈఈ మెయిన్ పరీక్షల్లో దేశవ్యాప్తంగా అసాధారణ విజయాలు సాధించారన్నారు. హైదరాబాద్‌లోని అన్ని క్యాంపస్‌ల నుంచి 1500 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత పొందారన్నారు.

అందులో 57 మంది విద్యార్థులు 99 శాతం పైగా సాధించారని చెప్పడం గర్వంగా ఉందన్నారు. ఇది మా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషికి నిదర్శనమన్నారు. టాప్ 4 విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల స్కాలర్‌షిప్ ఇవ్వడం జరిగిందన్నారు. హైదరాబాద్ క్యాంపస్‌ల నుంచి పల్లా శివ సంకేత్ రెడ్డి, పీ వెన్నెల, పీ దివిత్ రెడ్డి వివిధ సబ్జెక్టుల్లో 100 పర్సెంటైల్ సాధించారన్నారు.

జేఈఈ మెయిన్ 2025లో 99.31 శాతం పైగా ఎన్టీఏ స్కోరు సాధించిన హైదరాబాద్ విద్యార్థులు వీరు.. వేదాంత్ సక్సేనా (99.9492), నాగంవార్ హరితేజ్ (99.9226), సురవరం ప్రణయ్ రెడ్డి (99.9067), పల్లా శివ సంకేత్ రెడ్డి (99.8799), పీ వెన్నెల (99.7884), అవనీష్ నితిన్ కాబ్రా (99.7120), పీ దివిత్ రెడ్డి (99.6929), బింగి శ్రీహర్ష (99.6900),గాండ్ల అనిరుధ్ (99.6435), ఎండీ రిఫా ఉర్ రెహమాన్ (99.5851), సిద్ధార్థ రాఘవ (99.5659), క్షితిజ్ జైన్ (99.5611), పోలనాటి అనిష్ (99.5500), ప్రణయ్ వెంకటేష్ (99.5179), వీ శశి కౌశిక్ (99.4890), బీ తన్మయ్ కార్తీక్ (99.4446), ప్రాథా అకిరి (99.3631), తవనం శ్రీవిద్య (99.3525), హర్షిత రాంగోజు (99.3357), ఎస్ రథేష్ (99.3150)

# దేశం కోసం గాంధీ కుటుంబం అనేక త్యాగాలు చేసింది : సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈ దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ ఆయన సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. నిన్న మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి సంజయ్ గాంధీ కుటుంబం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గాంధీ భవన్ లో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మీడియా సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశం కోసం గాంధీ కుటుంబం అనేక త్యాగాలు చేసిందని, ఆఫ్టాల్ బీజేపీకి, ఈడీకి భయపడుతుందని అనుకుంటే అది కమలం పార్టీ పొరపాటే అని అన్నారు. దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలని అనుకుంటే వందల మంది ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది వాళ్ళు అవినీతి కి పాల్పడకపోయేదా.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని బధనామ్ చేస్తున్నారు..! స్వాతంత్ర ఉద్యమంలో నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రజల గొంతుకగా నిలిచిందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో భారతీయుల తరుపున ఒక పత్రిక ఉండాలనే లక్ష్యంతో నెహ్రూ గారు 1938 లో నేషనల్ హెరాల్డ్ ను ప్రారంభించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సొంత పత్రికైనా నేషనల్ హెరాల్డ్ కు కాంగ్రెస్ సాయపడడంలో తప్పేముంది అన్నారు. అందులో వ్యక్తిగతంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ప్రయోజనాలేముంటాయి, ఇక్కడ డబ్బు మార్పిడి లేనప్పుడు మనీలాండరింగ్ కేసు ఎలా నమోదు చేస్తారు ప్రశ్నించారు. రూ 90 కోట్లు అప్పుల్లో కూరుకుపోయిన నేషనల్ హెరాల్డ్ ఎలాంటి లాభాపేక్ష లేని యంగ్ ఇండియా సంస్థ ద్వారా గట్టెకించేందుకు ప్రయత్నిస్తే తప్పు పడతారా ? మొత్తమంతా పారదర్శకంగా ఉన్నా రాజకీయకక్షతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్న బీజేపీ తమ అవసరమైనపుడల్లా ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగపరుస్తోంది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది అన్నారు. దేశంలో రోజు రోజుకు బీజేపీ ప్రభుత్వం మసకబారడం, కాంగ్రెస్ ప్రజలకు చేరువవుతుండంతో దిక్కు తోచని నరేంద్ర మోదీ సర్కార్ మరోసారి ఈడీ అస్త్రాన్ని ఉపయోగించింది. బడుగు, బలహీన వర్గాలకు సామజిక న్యాయం అందించాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ ను ఆ వర్గాలు అక్కున చేర్చుకుంటే పాలుపోనీ బీజేపీ ఈడీ పేరుతో కుట్రలు ప్రారంభించింది అన్నారు. బీజేపీ నేతలకు మతం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదన్నారు. కులం, మతం పేరు చెప్పుకొని ఇంకెన్నాళ్లు పబ్బం గడుపుకోవాలని చూస్తారన్నారు. తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుందనుకోవడం పగటి కలే అన్నారు. బలం లేకున్నా ఎందుకు హైద్రాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ పార్టీ మద్దతు ఉంటుందన్న ఆశతో, ఎవరి ఓట్లు వస్తాయనే నమ్మకంతో బరిలో నిలిచారని అన్నారు. బిఆర్ఎస్ తో రహస్య ఒప్పందం నిజం కదా, సంఖ్య బలం లేని మీరు ఎవ్వరి ప్రేమతో ఇంకా ఎవ్వరి అండదండాలు చూసుకొని పోటీచేస్తున్నారు. 25 ఏండ్ల క్రితం మురికికూపంగా ఉన్నసబర్మతి నదిని బీజేపీ పర్యటన హబ్ గా మార్చుకుందన్నారు. కానీ తెలంగాణాలో మూసి రివర్ డెవలప్మెంట్ కు ఎందుకు అడ్డుపడుతున్నారని బీజేపీ నేతల తీరు సరైయింది కాదన్నారు. బిజెపి,బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

# హిందువులపై దాడులు చేస్తే సహించేది లేదు : కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హిందువులపై దాడులు చేస్తే సహించేది లేదని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గత వారం రోజులుగా పశ్చిమ బెంగాల్ లో హిందువులపై జరుగు తున్న దాడులకు వ్యతిరేకంగా శనివారం ఆమె మౌలాలి డివిజన్ పరిధిలోని ఎం జె కాలనీలో బీజేపీ నాయకులు, స్థానికులతో కలిసి నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడుతూ..పశ్చిమ బెంగా ల్ లో హిందువులకు రక్షణ కరువైందని, వారి పై వరుస దాడులు జరుగుతున్నా, నియం త్రించడంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘోరంగా విఫలమైనారని ఆమె విమర్శించారు. పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివి జన్ అధ్యక్షుడు శివగౌడ్, మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, ప్రసాద్ చౌదరి, ఫణీం ద్ర శర్మ, మౌలాలి శ్రీనివాస్ యాదవ్, మహేష్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో హెచ్‌కే హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో తారల సందడి

- ప్రారంభించిన సంగీత దర్శకుడు మణిశర్మ తదితర సినీ ప్రముఖులు
- అత్యాధునిక ప్లాస్టిక్ కాస్మెటిక్ సర్జరీలు అందుబాటులోకి




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్లాస్టిక్, కాస్మెటిక్, ఎస్తటిక్ సర్జరీల కు పేరొందిన హెచ్‌కే హాస్పిటల్స్, గచ్చిబౌలిలోని లుంబినీ ఎంక్లేవ్‌లో ఏర్పాటైంది. ఈ ప్రారంభోత్సవ వేడుక సినీ ప్రముకులు, సెలబ్రెటీలతో కళకళలాడింది. అత్యాధునిక సదుపాయాలు, నిపుణుల సంరక్షణతో ప్రపంచ స్థాయి ఎస్తటిక్, రికన్స్ట్రక్టివ్ చికిత్సలను ఒకేచోట అందించాలనే లక్ష్యంతో నెలకొల్పిన ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి, టాలీవుడ్ ప్రముఖులు బిగ్‌బాస్ తెలుగు స్టార్‌లు తళుకుమన్నారు. ఈ స్టార్-స్టడెడ్ లాంచ్ లో సంగీత దర్శకుడు మణిశర్మ, కమెడియన్ అలీ, నటి అనసూయ, నటుడు సంతోష్ శోభన్ పాల్గొన్నారు. దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత ఎస్‌కేఎన్, దీప్తి సునైనా, అలేఖ్య హారిక, గీతూ, సీత, కీర్తి భట్, సిరి శ్రీహాన్, నిఖిల్ విజయేంద్ర సింహా, శివజ్యోతి గంగూలీ, సంపూర్ణేష్ బాబు, జస్వంత్ జెస్సీ, శ్రావంతి చోకారపు వంటి పలువురు ప్రముఖులు సైతం ఈ వేడుకలో పాల్గొని హెచ్‌కే హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అందం ఆత్మ విశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని, అత్యాధునిక సేవలతో హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మీడియాతో హెచ్‌కే హాస్పిటల్స్ వ్యవస్థాపకులు హర్షిత, కార్తిక్ మాట్లాడుతూ, " అత్యాధునిక సాంకేతికతను నిపుణుల సంరక్షణతో కలిపి విలాసవంతమైన, పేషెంట్-సెంట్రిక్ వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో తమ సెంటర్ ని నెలకొల్పామని చెప్పారు.హెచ్‌కే హాస్పిటల్స్ అందిస్తున్న ముఖ్యమైన సేవల్లో ప్లాస్టిక్ సర్జరీ, కాస్మెటిక్ గైనకాలజీ, కాస్మెటిక్ డెర్మటాలజీ, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, కాస్మెటిక్ డెంటిస్ట్రీ, పర్మనెంట్ మేకప్, గైనకాలజీ ఉన్నాయని తెలిపారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలని కమిషనర్‌కు భాజాపా నాయకుల వినతి

## వేతనాలు చెల్లించకుంటే కార్యలయాన్ని ముట్టడిస్తాం



దమ్మాయిగూడ (జవహర్ నగర్), మేజర్‌న్యూస్: దమ్మాయిగూడ మున్సిపల్‌లో పని చేసే సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని దమ్మాయిగూడ బీజేపీ నాయకులు కోరారు. దమ్మాయిగుడ మున్సిపల్ బీజేపీ ఆధ్యక్షులు మూర నాగమల్లారెడ్డి, సీనియర్ నాయకులు, నాగారం మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలు ప్రశాంతిల ఆధ్వర్యంలో కార్మికుల పెండింగ్ వేతనాలు చెలించాలని కోరుతూ శనివారం దమ్మాయిగూడ కమిషనర్ నాగమణిని కార్యలయంలో కలిసి వినతిపత్రం సమరించారు. ఈపందర్భంగా వారు మాట్లాడుతూ...రెండు నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన సమయానికి జీతాలు అందించకపోతే కార్మికులు ఎలా బతికేదని తెలిపారు. అనునితం ప్రజలకు సేవా చేస్తున్న కార్మికులకు వెంటనే రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే సోమవారం కార్మికులందరితో కలిసి మున్సిపల్ కార్యలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు రాము, సామల భరత్‌రెడ్డి, డొంకెన రవిందర్ గౌడ్, తడుక కృష్ణనేత, రామిడి బాపిరెడ్డి, సతీష్‌కుమార్ , కె కుమార్, ఆంజనేయులు, సాయికృష్ణ చారి, చక్రపాణి, సురేష్ తదితరులు ఉన్నారు.

# 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మాజీ మంత్రి,సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ భవన్ లో ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నికి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ 2001లో పార్టీ స్థాపించినప్పుడు తెలంగాణలో ఈ పార్టీ ఉంటదా లేదా అని చెప్పి వీలు తెలంగాణ ఎప్పుడు తీసుకురావాలని ఆ రోజు అవహేళన చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారని అటువంటి సమయంలో పార్టీని స్థాపించి 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణను తీసుకొచ్చి పది సంవత్సరాలు పరిపాలించి ఎన్నో సంక్షేమ పథకాలు చేసి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టినారని అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా ఎన్నో అభివృాఎద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కూడా కేసీఆర్ ది అని అందుకే జిహెచ్ఎంసి లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ పెద్ద ఎత్తున 27న జరిగే సభకు తరలివచ్చి దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. ఈ



కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, కొమిరిశెట్టి సాయిబాబా, ముఖ్య నాయకులు వాళ్ళ వాలా హరీష్ రావు, మారబోయిన రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీకాంత్ ముదిరాజ్, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, అల్లావుద్దీన్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, గోపు శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్రావు, వెంకటేష్ యాదవ్, మల్లేష్, మల్లారెడ్డి, సలీం, సాయి గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీలో సమస్యలను చర్చించిన టీఎన్జీవో!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ఆదేశాల మేరకు అధ్యక్షులు మర్రం జగదీశ్వర్,ప్రధానకార్యదర్శి ఎస్ ఎం హుస్సేని ముజీబ్ టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు విక్రం కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కేఆర్ రాజ్కుమార్, ఎగ్జిక్యూటివ్సభ్యులు లైబ్రరీకి వచ్చి సిటీసెంట్రల్ లైబ్రరీ కార్యదర్శి పద్మజతో లైబ్రరీ ఉద్యోగి పి.సుకేశ్ సమస్యపై చర్చించారు.ఇతర సమస్యలపై చర్చించారు.కార్యదర్శి పద్మజ సానుకూలంగా స్పందిస్తూ సమస్యపరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు. సెంట్రల్ లైబ్రరీ కార్యదర్శిపద్మజను టీఎన్జీవో ప్రతినిధులు పూలబోకేతో సత్కరించారు.టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు విక్రం కుమార్, సెక్రటరీ కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కేఆర్ రాజ్కుమార్,టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ స్పోర్ట్స్ సెక్రటరీ బి.శంకర్, టీఎన్జీవోస్ యూనియన్హైదరాబాద్ పబ్లిక్ సెక్రటరీ వైదిక్ శాస్త్ర,ముకీద్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సిటీ సెంట్రల్ లైబ్రరీ సెక్రటరీ వరప్రసాద్,అసోసియేట్ ప్రెసిడెంట్ మహేందర్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఐటీఐ సత్యనారాయణ,సాహితీ, శ్రీదేవి,పెన్షన్ పేమెంట్ రాంరెడ్డి,శేఖర్,స్కూల్ ఎడ్యుకేషన్ రమేశ్, రతన్, సాయి,సూర్య, శివ,ఎగ్జిక్యూటివ్ విభాగం సభ్యులు, ఇతర ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈమేరకు టీఎన్జీవోస్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.


## పెద్దకర్మ



అనురాగం, ఆప్యాయతలు పంచుతూ
మా ఉన్నతికి అహర్నిశలు కృషి చేస్తూ అనునిత్యం
ప్రజల కోసం పరితపించిన ప్రజాసేవకులు మీరు.
తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, పాఠశాలలు
దేవాలయాల నిర్మాణాలలో తనవంతు
సహాయం చేసి అందరి మన్ననలను
పొందుతూ ఆపద్బాంధవుడిగా నిలిచిన
మీరు మా మధ్యలేరన్న నిజాన్ని
నమ్మలేకపోతున్నాము. దైవసన్నిధికి చేరిన
మీ ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ....బాధాతప్తహృదయాలతో...

**కీ॥శే॥ కొమరగౌని శంకర్ గౌడ్ గారు**
మరణం : 08.04.2025

భార్యలు : కె. దయవతి, కె.లక్ష్మమ్మ

**కుమారులు - కోడళ్ళు :**
కె. వెంకటేష్ గౌడ్ - మాధవి
కె. సురేష్ గౌడ్ - రజని, రాధిక
కె. గణేష్ గౌడ్ - సుచిత్ర
కె. శ్రీనివాస్ గౌడ్ - భాను, సౌమ్య

**కూతుళ్ళు - అల్లుళ్ళు :**
వై. హేమలత - కిశోర్ గౌడ్
ఐ. రమ్య - తులసీదాస్ గౌడ్
కె. సుజాత - రాము గౌడ్
డి. వరలక్ష్మి - శ్యామ్ గౌడ్

మనుమలు, మనుమరాళ్ళు, కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు

కార్యస్థలం : తేది.20.04.2025 ఆదివారం మ॥ 12.00 గంటల నుండి మా స్వగృహం
ఇ.నెం.1-66/1, ఖాజాగూడ, కె.యస్.జి.కాలనీ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా నందు జరుగును.

# పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య




నిజాంపేట్ మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హెచ్చరించారు. శనివారం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తృాఎతీయ మహాసభ సూరారంలోని వీఐపీ గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృాఎత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధి నిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పాలకుల పక్షం కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ కే సలీమా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని పిలువునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ సీనియర్ నాయకుడు దామెర జగదీశ్వర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి శంకర్, కోశాధికారి గోవిందరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందునూరి నాగరాజుగౌడ్ (జెమినీ నాగరాజు), కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడుగా పిట్ల శంకర్ (విశాలాంధ్ర), వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి.శివకుమార్ (శనార్తి తెలంగాణ), కార్యదర్శిగా ఏ. గోవిందరావు (వార్త), ఉపాధ్యక్షులుగా ఈ. మంజుల, (ప్రజా వినికిడి), ఎం. దివాకర్, కావలి మోహన్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శిగా పి. బ్రహ్మాచారి (తెలుగు ప్రభ), సహాయ కార్యదర్శిగా కొండ సంజీవ్ కుమార్ (ఆంధ్రప్రభ), కోశాధికారిగా మన్నే వినోద్ (నవతెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి (సాక్షిత), సుస్మిత (ప్రజాకలం), రాజు (ప్రజాదర్బార్) తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా కమిటీకి తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (టీబీజేఏ) కన్వీనర్ గా రాజేష్, కో-కన్వీనర్లుగా కోటేశ్వరరావు, దుర్గారావు, శ్రీనివాస్, సత్య, సత్యం తదితరులు ఎన్నికయ్యారు.

# ఉటుకూరు మణిదీప్‌కు అరుదైన గౌరవం

### లవకుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం..

### సామాజికంగా, ఆధ్యాత్మికంగా మణిదీప్ విస్తృత సేవలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:మణిదీప్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా యూత్ కన్వీనర్, యువకెరటం ఉటుకూరి మణిదీప్ కు అరుదైన గౌరవం దక్కింది.అయోధ్య రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆదీనంలోని లవకుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ (వృత్ర అయోధ్య)కు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా ఆయన నియమితులయ్యారు. మణిదీప్ కు ఆ ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.ఆయన సామాజిక సేవకుడిగానే కాకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు ఆధ్యాత్మిక క్షేత్రాల నిర్మాణాల్లో భాగస్వామిగా నిలుస్తూ వస్తున్నారు.తెలుగు రాష్ట్రాల తో పాటు వివిధ రాష్ట్రాల్లో సైతం తన సేవలను విస్తృాఎతం చేశారు. మణిదీప్ ఛారిటబుల్ ట్రస్ట్ తరువున నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు చేయూతనిస్తున్నారు. ఇప్పటివరకు ఆర్థిక స్తోమత లేని దాదాపు 180 మంది నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించారు. అలాగే ఉన్నత చదువులు చదివే 30 మంది వరకు ల్యాప్ ట్యాప్ లను ప్రదానం చేశారు.ఇవేకాకుండా నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కలిగిస్తూ వారికి మెడిసిన్ తో పాటు న్యూట్రిషన్ విటమిన్ ఆహారాన్ని అందిస్తూ వస్తున్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా యూత్ కన్వీనర్ గా పలు సంస్థలతో కలిసి రక్తదాన శిబిరాల నిర్వహణ,విపత్తుల సమయంలో తీవ్రంగా నష్టపోయిన వారికి అండగా నిలబడుతూ వస్తున్నారు.ఆయన చేసిన సేవలకు గాను ఇటీవల హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని కూడా అందుకున్నారు. ఆయన సామాజికపరంగా, ఆధ్యాత్మిక పరంగా ఆయన చేస్తున్న సేవలను గుర్తించి అయోధ్యరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీశ్రీశ్రీ మహంత్ నిత్యగోపాల్ దాస్ జీ మహరాజ్, శ్రీశ్రీ కమల్ నయన్ దాస్ మహరాజ్లు ఈ కీలకమైన బాధ్యతలను అప్పగించారు.లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ తరువున చేపట్టే ఆధ్యాత్మిక కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రంలో ఆయన ముందుకుతీసుకువెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఈ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్న మణిదీప్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లవకుశ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సేవలు చేపడుతున్న దృాఎష్ట్యా తెలంగాణ రాష్ట్రం నుంచి తనకు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ట్రస్ట్ ఇచ్చే పిలువు మేరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలను,సామాజిక సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృాఎతం చేయనున్నట్లు చెప్పారు.తనపై నమ్మకం ఉంచి రాష్ట్రం నుంచి తనకు ట్రస్ట్ బాధ్యతలు అప్పగించిన శ్రీశ్రీశ్రీ మహంత్ నిత్య గోపాల్ మహరాజ్, శ్రీశ్రీ కమలనయన్దాదాస్ మహరాజ్ లకు ఆయన కృాఎతజ్ఞతలు తెలిపారు.

**జూన్ 1 నుంచి శ్రీరామ శోభాయాత్ర** ... జూన్ 1 నుంచి అయోధ్యథామ్ వీధుల్లో శ్రీరామ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు మణిదీప్ తెలిపారు.ఈ మేరకు శోభా యాత్ర సందర్భంగా జూన్ 10 వరకు చేపట్టే కార్యక్రమాల వివరాలను ఆయన వెల్లడించారు.జూన్ 2న అయోధ్యధామ్ వాసుదేవ్ ఘాట్లో రామ రక్ష హోమ,3న సరయుఘాట్లో శ్రీశ్రీ రామ మహాభిషేకం,4న వాసుదేవ్ ఘాట్లో సహస్ర మోదక యాగం,5న సీతారామ కళ్యాణోత్సవం,6న నవగ్రహ హోమం,7న శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేకం, 8న రామకథ,సుదర్శన హోమం,మృాఎత్యుంజయ హోమం,9న మహంత్ నిత్య గోపాల్దాస్ జన్మదిన వేడుకలు, 10న లవకుశ ఉత్సవం,సంత్ సమ్మేళన్ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.

## ఒలంపియాడ్ విజేతలకు బహుమతుల ప్రదానం




రవీంద్రభారతి మేజర్ న్యూస్ ,: తెలంగాణ రాష్ట్రానికి చెందిన నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు సీఎన్ఏపీ ఎస్ ఒలింపియాడ్స్-2024-25 ఫలితాల్లో తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. శనివారం అఖిల భారత టాపర్లకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతి జరిగింది. ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ రమ, సింధూర విచ్చేసి అఖిల భారత టాపర్లను ఆమె సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఅత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ప్రోత్సహించే తల్లిదండ్రులను, వారి విజయానికి దోహదపడిన బోధనా, బోధనేతర సిబ్బందిని అభినందించారు.ఈ పరీక్ష " సిరీస్ విభాగంలో గణితంపై దృాఎష్టి సారించిందని, ఈ ఫలితాలు భారతదేశంలో నంబర్ వన్ పాఠశాలగా నారాయణ స్థానాన్ని పునరుద్ఘాటిస్తాయని సింధూర పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జనరల్ మేనేజర్ కే. గోపాల్ రెడ్డి, సి.ఎస్ కృాఎష్ణ ప్రసాద్, పి. మురళీ కృాఎష్ణ, ఎం. రామేశ్వర్ రావు, నాగేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## యాంటిసోషియల్ ఇండియన్ హౌస్ మ్యూజిక్ ప్రాజెక్ట్‌ను ఫేక్ టాటూస్‌తో ప్రదర్శన




హైదరాబాద్: మేజర్ న్యూస్: ప్రపంచ భూగర్భ దృాఎశ్యంలో ఒక మార్గాన్ని వెలిగిస్తూ, ఫేక్ టాటూస్ ఒక డీజే, నిర్మాత మరియు ప్రదర్శనకారుడు, అతను అంతర్జాతీయ వేదికపై భారతీయ ఎలక్ట్రానిక్ సంగీత ప్రదర్శన అంటే ఏమిటో పునర్నిర్వచించాడు. 2024 లో మాత్రమే, అతను 9 దేశాలలో ప్రదర్శన ఇచ్చాడు, ఇటలీ, జర్మనీ, జపాన్, పోలాండ్, థాయిలాండ్, మరిన్నింటిలో క్లబ్లు మరియు ఉత్సవాలకు ముఖ్యాంశంగా నిలిచాడు. అతని బ్రేక్అవుట్ ట్రాక్ హాసీన్ రతీన్ (హ్యాపీ నైట్స్) నైట్ లైఫ్ గీతంగా మారింది, భారతదేశంలో 1 స్థానాన్ని దక్కించుకుంది మరియు సరిహద్దులను దాటి ప్రతిధ్వనించింది. గ్లోబల్ టాప్ 100లో ఒకేసారి 4 ట్రాక్లతో, ఫేక్ టాటూస్ ఆ మైలురాయిని చేరుకున్న ఏకైక ఇండియన్ హౌస్ టెక్నో కళాకారుడిగా గుర్తింపు పొందింది. బార్ట్ స్కిల్స్, కొల్లెక్టివ్ టర్మాయిస్సే, ఎలి ఫర్, స్టీఫన్ జోల్క్ మరియు ఆలివర్ హంటెమాన్ వంటి దిగ్గజాలతో వేదికలను పంచుకున్న తర్వాత, టైస్టో మరియు షిబా సాన్ వంటి పేర్ల నుండి మద్దతు పొందుతూ, ఫేక్ టాటూస్ ప్రతి సెట్తోనూ హద్దులు దాటుతోంది. ప్రస్తుతం తన 4వ స్టూడియో ఆల్బమ్లో పనిచేస్తున్న ఈ కళాకారుడు కేవలం ఒక అలను తొక్కడం లేదు - అతను తన సొంత కదలికను నిర్మిస్తున్నాడు. నృాఎత్య వేదికపై ముడి గీతలు, హిప్నోటిక్ పొరలు, స్వచ్ఛమైన శక్తిని ఆశించండి.

## చందానగర్‌లో ముకుంద జ్యూవెలర్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ: చందానగర్ లో మొట్టమొదటి జ్యువలరీ ఫ్యాక్టరీ ఔట్లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యు ద జ్యువెలర్స్ ప్రారంభించారు. శనివారం చందానగర్ లో స్థానిక ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీ, బొగ్గారవు దయానంద్, స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, కెపి ఎచ్ బి, ఖమ్మం, కొత్తపేట, సోమాజిగూడ, హనుమకొండ, సుచిత్ర తమ బ్రాంచిలను ప్రారంభించామన్నారు. మేము ఊహించిన దానికంటే ఎక్కువ సక్సెస్ కావడంతో నేడు చందానగర్ లో తమ మరో నూతన బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగిందని సంస్థ ఎండీ నరసింహా రెడ్డి తెలిపారు. మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్ల కు కృాఎతజ్ఞతలు తెలిపారు. అలాగే మరెన్నో బ్రాంచీలను ప్రారంభిస్తామని తెలిపారు.

# అద్దెంకి దయాకర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

## -ప్రధాని మోడీని వాడువీడు అనడం మంచి పద్దతి కాదు : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19) ః ఎమ్మెల్సీ అద్దెంకి దయాకర్ ప్రధాని నరేంద్రమోడీని వాడువీడు అనడం మంచి పద్దతి కాదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మండిపడ్డారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... ఇటీవల ఎమ్మెల్సీ పదవి చేపట్టిన అద్దెంకి దయాకర్‌కు మంత్రి పదవి విస్తారేమోనని ప్రధాని మోడీపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. దళితజాతిని తలదించుకునే పరిస్థితి తీసుకువస్తున్నావని విమర్శించారు. మాట తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారన్నారు. భారతదేశం గాంధీ జాగీరా.... రాహుల్‌గాంధీ అధికారం రాకపోవడంతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ మతం, కులాల మధ్య చిచ్చు పెట్టి పాలించిందన్నారు. ఎమ్మార్జెన్సీ, నాయకులను జైళ్లలో పెట్టించింది కాంగ్రెస్సే అని గుర్తు చేశారు. ఇతర దేశాలకు సంపదను కట్టబెట్టిందన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, దేశ రక్షణ, పేదరిక నిర్మూలన కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. 370అర్టికల్, రామమందిరం, వక్ఫ్ బోర్డు, త్రిబుల్ తలాక్ వంటి చారిత్రత్మకమైన పనులు మోడీతోనే సాధ్యమైందన్నారు. రాజ్యాంగాన్ని అనేక సార్లు మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. దేశాభివృద్ధి మోడీతోనే సాధ్యమని, అందరూ సమానంగా ఉండాలన్నదే బీజేపీ లక్ష్యమన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాయకులు శర్వలింగం, ఆంజనేయులుగౌడ్, పత్తి సత్యనారాయణ, మాణిక్యరెడ్డి, జయశంకర్, కృష్ణమోహన్, జయసింహరెడ్డి, అభిలాష్, అనంతయ్య, వెంకటేశ్ తదితరులు

### ప్రతి లబ్ధిదారునికి రేషన్ బియ్యం

తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డులో కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంతో మధ్యాహ్న భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని, లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న వాటా ఎంత అని ప్రశ్నించారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి కేంద్ర ప్రభుత్వమే రేషన్ బియ్యం అందిస్తుందని, ప్రతి గ్రామంలో బీజేపీ కార్యకర్తలు ప్రచారం చేయాలని సూచించారు.



# నిబంధనల ప్రకారమే ఇందిర మ్మ ఇండ్లనిర్మాణం : ఎంపీడీవో శైలజారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 19): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,గృహనిర్మాణశాఖ మంత్రి ఆదేశాల మేరకు గ్రామాల్లో ఇల్లులేని నిరుపేదలను గుర్తించి వారికి స్వంత స్థలం ఉంటే మంజూరు చేయడం జరిగిందని ఇండ్ల నిర్మాణం నిబంధనల ప్రకారమే, అవకతవకలకు పాల్పడితే క ఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో శైలజారెడ్డి తెలిపారు. శనివారం మండల పరిషత్ సమావేశం మందిరంలో పంచాయితి కార్యదర్శులు, ఇందిరమ్మకమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 44 గజల నుండి 66 గజల వరకు ఉన్న స్థలంలో నిర్మాణం చేపట్టలని అన్నారు. పంచాయితీ కార్యదర్శి వర్క్ ఇన్స్పెక్టర్ మార్క్ అవుట్ ఇచ్చిన తరువాత బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి చేసినకా పంచాయితీ కార్యదర్శి ,సిబ్బంది తన లాగిన్లో ఫోటో కాప్చర్ చేసి ఆన్లైన్‌లో అప్లోడ్ చేస్తారు. నిబంధనల ప్రకారమే ఇండ్ల నిర్మించాలని ,ఇండ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారునికి మూడు సార్లు నిధులు మంజూరు చేయడం జరుగుతందన్నారు.బేస్మెంట్‌స్థాయి,ఊప్‌లేవల్,స్లాబ్‌వల్ పూర్తయిన వేంటనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం జరుగుతంద ని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు రవీందర్‌రెడ్డి, పంచాయితి కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కొత్త ప్రశభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

## డీసీపీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 19): బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను పరిగణనలోకి తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్ గౌడ్, రాజేంద్రనగర్ వైఎస్ ప్రెసిడెంట్ దుద్దు ఆకాష్‌లు అన్నారు. ఈ మేరకు శనివారం సైబరాబాద్ డీసీపీ వినీత్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇటివల ఓ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య పరిరక్షణకు ముప్పుగా ఉంద న్నారు. బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనాలని చూస్తున్నట్లు తెలిపారు. ఆ వ్యాఖ్యల నిజానిజాలు, వీడియో, ఆడియో ఆధారాలతో పాటు సందర్భాన్ని పరిశీలించి బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు లేదా రాజకీయ నాయకుల ప్రమేయంతో ఏమైన కుట్ర ఉందా అనే అంశంపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ప్రజల నమ్మకాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని ప్రభావితం చేసే అంశమన్నారు. అందువల్ల త్వరితగతిన పారదర్శకంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హిందూజ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరిగౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సౌందర్య రాజన్, కప్పర దుర్గేష్, మందుల సైదులు, శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయి కిషోర్ ముదిరాజ్, గణేష్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ వీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### రక్త దాతలను అభినందించిన కార్పొరేటర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యూత్ విభాగం ఆధ్వర్యంలో శనివారం కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ లోని మాధవరం నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమ్మానికి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజాదేవి రంగారావు, ఐ వీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తో కలిసి రక్తదాతలను ప్రశంసా పత్రాలు, మెమోంటో లతో సత్కరించి అభినందించారు. అనంతరాం కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యూత్ విభాగం ఇలాంటి కార్యక్రమం చేపట్టి దాదాపు 4000 యూనిట్లను సేకరించి తలసేమియా వ్యాధి చిన్నారులను అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐ వీఎఫ్ రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షుడు కట్ట రవికుమార్, ప్రోగ్రాం కన్వీనర్ కాపర్తి నాగరాజు, నవీన్, అజిత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### - మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు- గులాబీ సైనికులారా తరలి వెళ్లాలి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండగా నేడు రేవంత్ పాలనలో దుర్భిక్షం తాండవిస్తుందని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు విమర్శించారు. బిఆర్ఎస్ భవన్ లో మాజీ మంత్రివ సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని దిశా నిర్దేశం చేసినారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ 2001లో పార్టీ స్థాపించినప్పుడు తెలంగాణలో ఈ పార్టీ ఉంటదా లేదా అని చెప్పి వీలు తెలంగాణ ఎప్పుడు తీసుకురావాలి అని అవహేళన చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారు అని అన్నారు. పార్టీని స్థాపించి 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణను తీసుకొచ్చి పది సంవత్సరాలు పరిపాలించి ఎన్నో సంక్షేమ పథకాలు చేసి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా మాజీ సీఎం కేసీఆర్ నిలబెట్టినారని అన్నారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కూడా కేసీఆర్ దక్కిందన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ పెద్ద ఎత్తున 27న జరిగే సభకు తరలివచ్చి దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ కార్పొరేటర్, కొమిరిశెట్టి సాయిబాబా, ముఖ్య నాయకులు వాళ్ళ వాలా హరీష్ రావు, మారబోయిన రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీకాంత్ ముదిరాజ్, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, అల్లావుద్దీన్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, గోపు శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్రావు, వెంకటేష్ యాదవ్, మల్లేష్, మల్లారెడ్డి, సలీం, సాయి గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కౌలు రైతు అశోక్‌రెడ్డి మృతి

### భారతీయ కిసాన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విద్యాసాగర్

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 19) : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కౌలు రైతు అశోక్‌రెడ్డి మృతి చెందినట్లు భారతీయ కిసాన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విద్యాసాగర్ అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని చిన్న ఎల్కిచర్ల గ్రామ పంచాయితి సోమారంపాడ్ గ్రామ శివారులో గత మూడురోజుల క్రితం విధ్యుత్ షాక్‌తో మృతి చెందిన అశోక్‌రెడ్డి కుటుంబాన్ని భారతీయ కిసాన్ సంఘం సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మృతి చెందిన అశోక్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు.

# బందా విశ్వేశ్వరరావు సేవలు అమోఘం

- సైదాంతిక సిద్ధాంత నేతగా కొనసాగారు
- నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించి పనిచేశారు
- బ్రాహ్మణ పరిషత్, బిజెపి అభివృద్ధికి విశేష కృషి
- కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిస్వార్థంగా సేవలు
- సేవరంగంలో సైతం సేవలందించిన బందా విశ్వేశ్వరరావు
- సంతాప సభలో వక్తలు





కే.పి.హెచ్.బి. కాలనీ, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బంధా విశ్వేశ్వ



రరావు నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేశారని మాజీ కౌన్సిలర్ పి.హరీష్ రెడ్డి అన్నారు. బందా విషేశ్వరరావు సంతాప సభ శనివారం హౌసింగ్ బోర్డ్ కాలనీ ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ సందర్భంగా బిజెపి నేత బందా విశ్వేశ్వరరావు చిత్రపటానికి పూలవమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుల మతాలకు ప్రాంతాలకు పార్టీలకతీతంగా నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బందా విశ్వేశ్వరరావు నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేశారని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి తో పాటు నిరంతరం సమాజ హితం కోసం పరితపించాలని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృాఎషి చేసినప్పుడే బందా విశ్వేశ్వరరావుకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. కరోనా కష్టకాలంలో పేదల పక్షాన సేవలందించిన గొప్ప మనోజ్ మహోన్నత మానవతా మూర్తి బందా విశ్వేశ్వరరావు అన్నారు. కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ నాయకులు యాదగిరి, ఐడిపిఎల్ నారాయణరావు, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, హెచ్ ఎన్ మూర్తి, బైరెడ్డి గోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు వినోద్ కుమార్, సి. కుమారస్వామి, ఆకుల రాము, కొంగరి శ్రీనివాస్ హరిబాబు, నరేన్, ఏనుగు వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, బిజెపి మహిళా నాయకురాలు వరలక్ష్మి, జనసేన నాయకులు కొల్లా శంకర్, బి ఎం ఎస్ నాయకులు వివి సుబ్బారావు, శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా నర్సింగరావు, కోదండ రామయ్య, బిసి సంఘం నాయకులు బాసెట్టి నర్సింగరావు, బ్రాహ్మణ పరిషత్ సంఘు నాయకులు పి సుశీల రాజగోపాల్, సివి రావు, నిరంజన్ దేశాయ్, పంచ గంగేశ్వర్, సాయినాథ్, గరికపాటి శర్మ, మంగపతి రావు, గిరి ప్రసాద్, సూర్య ప్రకాష్ రావు, శ్రీశైలం, జయ బాబు, సరస్వతి శిశు మందిర్ కమిటీ నాయకులు రాజేశ్వరరావు, వైకుంఠం, మహేష్, బందా సత్యనారాయణ, నరేంద్రబాబు, బందా విశ్వేశ్వరరావు కుమారుడు బందా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## 'అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులను కల్పించాలి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ అసైన్డ్‌ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నాచౌక్ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు.ఎర్రోళ్ళశివయ్య రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. ప్రొ.గాలివినోద్ కుమార్,జేబీరాజు ఆధ్వర్యంలో ఈ ధర్న జరిగింది. జేఏసీ డిమాండ్లు ఇవే: 1977పీఓటీ చట్టాన్నిరద్దుచేయాలని డిమాండ్ చేసారు. అసైన్డ్ భూములకు యాజమాన్యహక్కులను కల్పించాలని కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలో బస్తీలలోని ఇండ్లను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఆన్‌లైన్‌లో రిజిస్టర్ కానిభూములను వెంటనే ఆన్‌లేయాలని డిమాండ్ చేసారు. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి అసైన్డ్ ధారులకే కెటాయించాలని కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మురికివాడలలో నివసిస్తున్న పేదవారి ఇండ్లకు యాజమాన్య హక్కులను కల్పించాలని డిమాండ్ చేసారు.శంకర్, రాము, ఎన్.రాములు, డేవిడ్,రాజ్‌కుమార్ తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## ఈ రోజు మీ బిజెపి ప్రభుత్వం- రేపు మా కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి వాళ్లకు వడ్డీ మీద వడ్డీ చెల్లిస్తాం

### మలక్‌పేట్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బద్దం సురేందర్ రెడ్డి



మలక్‌పేట్, మేజర్‌న్యూస్: దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల కుటుంబంపై మోడీ ప్రభుత్వం విషం చిమ్ముతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడి ఛార్జిషీట్ చేయడం సిగ్గుచేటు అని బద్దం సురేందర్ రెడ్డి అన్నారు. నీలాంటి చేతులు పెట్టడం ఆ ప్రజా స్వామికం అంటూ కేంద్ర ప్రభుత్వంపై మలక్‌పేట్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బద్దం సురేందర్ రెడ్డి మండి పడ్డారు. మోడీ అధికార అహంకారంతో ప్రభుత్వ సంస్థలను నాశనం చేస్తూ స్వయం ప్రతిపత్తి గల సంస్థలను మోడీ తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ ఆ సంస్థను నిర్వీర్యం చేస్తున్నారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చెప్పడం కేవలం బిజెపి స్వార్థ రాజకీయ స్వార్థమేనని బద్దం సురేందర్ రెడ్డి విమర్శించారు.త్వరలోనే మోడీ నిరంకుశ పరిపాలనకు ప్రజలు సరైన బుద్ధి చెప్తారని బుద్ధం సురేందర్ రెడ్డి అన్నారు.

## మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి : మేకల సారంగపాణి

సీతాఫలమండి, మేజర్ న్యూస్: రెండు సార్లు పార్లమెంటు సభ్యులుగా పనిచేసిన అంజని కుమార్ యాదవ్ బాధ్యతాయుతంగా వ్యవహరించవలసింది పోయి మంతిభ్రమించి నిప్పులాంటిమనిషి అయిన నిజాయితీ పరుడైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పైన చేసిన వాక్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే సికింద్రాబాద్ నియోజకవర్గంలో తిరగనియ్యమని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి హెచ్చరించారు. కల్లు తాగిన పిచ్చి కోతిలా అంజన్ కుమార్ మాట్లాడారని ఇది మంచి పద్దతి కాదని సారంగపాణి అన్నారు. సొంత పార్టీలో ఉనికి కోల్పోయిన అంజన్ కుమార్ యాదవ్ సహనం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ నాయకులను పైన కూడా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, వారి మందలింపుతో దిక్కుతోచని పరిస్థితులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై అక్కసు వెళ్ళిబోసున్నారని వెంటనే అన్న మాటలపై బహిరంగ క్షమాపణ చెప్పి తను చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని లేకుంటే అంజన్ కుమార్ యాదవ్ ఎక్కడా తిరుగుతే అక్కడ అడ్డుకుంటామని పిచ్చి కుక్కను తరిమినట్లు వెంబడిస్తామని మేకల సారంగపాని హెచ్చరించారు. అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మను సీతాఫలమండి శివాజీ విగ్రహం దగ్గర కార్యకర్తలందరూ కలిసి దహనం చేసారు. ఈ కార్యక్రమంలో కందటి నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల



కృష్ణమూర్తి, కనకట్ల హరి, వేణు యాదవ్, పోచయ్య యాదవ్, ఆకారం రమేష్, వెంకటేష్ గౌడ్, శారదా ఉడుత మల్లేష్, వీరన్న, ప్రకాష్ గౌడ్, ప్రభు గుప్తా, సేతు మహేష్, గణేష్ ముదిరాజ్, ఆదర్శ ముదిరాజ్, ఈ.ఎల్. ప్రతాప్, ముత్తు మంజుల, పస్తం కుమార్, కరుణాకర్, ఆకుల సంపత్, హంసరాజ్, విజయ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వ, చలన చిత్ర అభివృాఎద్ధి సంస్థ వారి సౌజన్యం తో, టి. బి.ఆర్. ఆర్ట్స్ క్రియేషన్స్ హైదరాబాద్ వారి ప్రధమ వార్షికోత్సవ వేడుక, భారత్ వికాస్ పరిషత్, కూకట్పల్లి నందు కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కృాఎష్ణ రాయబారం పౌరాణిక పద్యనాటకం ప్రదర్శించారు. ఒకటవ కృాఎష్ణునిగా చి. చింతలపాటి రాజన్య లక్ష్మి, అర్జునుడుగా డా. చింతలపాటి శూలపాణి, దుర్యోధనుడుగా చిట్టి బాలనాగేశ్వరరావు గారు నటించగా రెండవ కృాఎష్ణుడుగా అధ్యక్షులు, టి బి ఆర్ ఆర్ట్స్. టి. బాబురాజు నటించగా, దుర్యోధనుడుగా పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ, కర్ణుడుగా ఎస్. ఇ. ఎస్. చౌదరి, వికర్ణుడుగా తులసీ కృాఎష్ణ, అశ్వాద్ధామ గా.. . సి. హెచ్. శూలపాణి, విదురుడు గా ఓలేటి శ్రీనివాసాచార్యులు, ధృాఎతారాష్ట్రునిగా .వి.సూర్యప్రకాష్,భీష్ముడు గా శ్రీ.వి. ఎల్. నర్సింగ రావు, ద్రోనునిగా ఎమ్. రామ్మోహన రావు నటించిన ఈ నాటకానికి సంగీత నిర్వహణ డా. నామా చంద్రబాబు నాయుడు కాగా, ముఖ్య అతిధులుగా సత్కళాభారతి సత్యన్నారాయణ, శ్రీ కుందుర్తి వెంకట కృాఎష్ణ హాజరయ్యారు. ఈ నాటకానికి ఆహార్యం బి. పరమేశ్వర్.. నిర్వహణ. . టి. ఎమ్. చక్రవర్తి.

## రాజ్యాంగ విలువల పట్ల దేశ ప్రజల్లో గౌరవ భావాన్ని పెంపొందించాలి : టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



దుండిగల్ మేజర్ న్యూస్ : రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడుకున్నదని, భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, రాజ్యాంగ విలువల పట్ల దేశ ప్రజల్లో గౌరవ భావాన్ని పెంపొందించడానికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిలతో కలిసి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా జరుగుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ మరియు 8 జీహెచ్ఎంసీ డివిజన్లలో పార్టీ అధ్యక్షుల నేతృాఎత్వంలో పాదయాత్రలు నిర్వహిస్తూ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తున్న విషయాన్ని నర్సారెడ్డి భూపతిరెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి వివరించారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా ?

- కాలనీల అభివృద్ధిని అడ్డుకోవడం ఎమ్మెల్యే మానుకోవాలి
- రాచకాల్వ ఆక్రమణలపై గతంలోనే ఫిర్యాదు చేశాం
- ఎమ్మెల్యేగా ఉండి ఏం చేశారని ప్రశ్నించిన కార్పోరేటర్
- వ్యక్తిగత విమర్శలు చేసి స్థాయిని దిగజార్చు కోవద్దు
- సౌమ్యుడు, మృధు స్వభావి లచ్చిరెడ్డిపై ఆరోపణలు హేయమైన చర్య
- ఎమ్మెల్యే దేవిరెడ్డిపై బిజెపి నేతల ధ్వజం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని రాచకాలువపై ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు జరిగింది బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనేనని అపుడు అధికార పార్టీ ఎమ్మెల్యే గా ఉన్న సుధీర్‌రెడ్డి ఏం చేస్తున్నాడని బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు ప్రశ్నించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతు తన స్థాయిని దిగుజార్చుకుంటున్నాడని విమర్శించారు. శనివారం సచివాలయనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శివారు కాలనీలకు డ్రైనేజీ సౌకర్యం కల్పించడానికి తాము విశ్వ ప్రయత్నం చేస్తున్నామని అందులో భాగంగా హయత్‌నగ ర్ కు ఔట్‌లెట్ ఇచ్చేందుకు అవకాశం ఉండడంతో దాని నిర్మాణానికి కృషి చేశామన్నారు. తనకు క్రెడిట్ దక్కదన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే ఆయన అనుచరులు రాచకాలువ డ్రామాను తెరపైకి తీసుకువచ్చి ప్రజలను గందరగోళం చేస్తున్నారని విమర్శించారు. రాచకాలువపై అక్ర మ నిర్మాణాలను కూల్చి వేసేందుకు తాము ఫిర్యాదు చేయడంతో పాటు అకకడే నిల్చుంటామని దమ్ముంటే ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు వచ్చి కూల్చి వేతలకు సహకరించాలని సవాలు విసిరారు. ప్రజలు నాకు మొదటి సారి పోటీ చేస్తేనే గెలిపించారని వారికి రుణపడ ఉండి సేవ చేస్తున్నానని తెలిపారు. 118 జి.ఓ తో ప్రజలకు ఒరిగిందేముందని ప్రశ్నించారు. అనవసరమైన రాజకీయాలు, రాద్ధాంతాలు వదిలేసి అభివృద్ధిపై దృష్టి సారించాలని, మరోసారి వ్యక్తిగత విమర్శలకు పోతే సహించేది లేదన్నారు. గ్రేటర్‌లోనే నెంబర్ వన్ కబ్జా కోరు సుధీర్‌రెడి గ్రేటర్ హైదరాబాద్ నగరంలోనే నెంబర్‌వన్ కబ్జాకోరుగా సుధీర్‌రెడ్డి నిలబడతాడని బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి ధ్వజమెత్తారు. నియోజకవర్గంలోని 11 డివిజన్లలోసుధీర్‌రెడ్డి కబ్జాలు కనిపిస్తాయన్నారు. రాచకాలువ ఆక్రమణలు ఇపుడు గుర్తుకు వచ్చాయా, క్రిస్టల్ ఎవెన్యూను నిర్మిస్తున్నపుడు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న విషయం సుధీర్‌రెడ్డి మర్చిపోయారా ..అపుడు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. దాంతో పాటు ఆ పక్కనే ఏర్పాటు చేసిన జి స్క్వేర్ వెంచర్‌లో 8 ఎకరాలకు పైగా చెరువు ఉన్న సంగతి ఎమ్మెల్యేకు తెలువదా ? ఆ చెరువును పూర్తిగా మాయం చేసి వెంచర్ చేస్తుంటే అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఏం చేశాడో ప్రజలకు చెప్పాలని సామ రంగారెడ్డి డిమాండ్ చేశారు. వెంట రౌడీలు లేకుండా తిరుగలేని దుస్థితిలో ఎమ్మెల్యే కార్పోరేటర్లు వంగా మధు, కొప్పుల తన వెంట రౌడీలు లేకుండా తిరగలేని దుస్థితిలో ఎమ్మెల్యే ఉన్నాడని చంపాపేట్ కార్పోరేటర్ వంగా మదుసూదన్‌రెడ్డి, మన్సూరాబాద్ కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డిలు విమర్శించారు. తన పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు కార్పోరేటర్ల హక్కులను కాలరాశి కనీసం నిదులు లేకుండా షో పుటప్ చేశాడన్నారు. నియోజకవర్గానికి 8 కోట్ల రూపాయలనిదులు వస్తే కేవలం 50 లక్షలు ఖర్చుచేసి మిగతా నిధులు ప్రభుత్వానికి వెళ్లి పోయేలా చేశాడని ఆరోపించారు. ఒక్కో డివిజన్‌లో ఒక్కో కార్పోరేటర్‌ను టార్గెట్ చేస్తు అవాకులు, చవాకులు పేలుతూ ఇష్టానికి మాట్లాడుతున్నాడని దీనికి సరైన రీతిలో బుద్ధి చెబుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కార్పోరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, చిత్రాంజన్, శశికాంత్, యాదిరెడ్డి, జగన్మోహన్‌చారి, దేవేందర్, అశోక్‌రెడ్డి, సైదులు, శర్మ, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిజెపి వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, సీనియర్ నాయకులు బొమ్మ రఘురామ్‌నేత, శంకరయ్యగౌడ్, గంగం ప్రేమ్‌నాద్, శరత్‌కుమార్, శివశంకర్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, సుధీర్, పవన్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, రమేష్, ఫణి, కిషోర్, మురళి, విజయ్, రాజు, సురేష్‌కుమార్, గౌరీ శంకర్, ప్రేమ్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డిని కల్సి సత్కరించిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన కొండూరు గంగాధర్‌ను సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా చేస్తే, నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను,సంఘం ప్రతినిధులను తాను నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గారితో నేరుగా కలిసి మాట్లాడేందుకు తగిన అవకాశం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి తగిన హామీ ఇచ్చినట్లు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేకంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి,భద్రచలం అధ్యక్షులు,కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి,ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శిలతోకల్సి కొండూరు గంగాధర్ ప్రత్యేకంగా కంది శ్రీనివాస్‌రెడ్డినికల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,నాల్గవ తరగతి ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. అనంతరం కంది శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన కొండూరు గంగాధర్ తమ జిల్లా వాస్తవ్యుడు కావడంవల్ల, మీరందరుకల్సి ముందుగా కొండూరు గంగాధర్‌ను సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా



చేయిస్తే,తానుసైతం తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంకు పూర్తి సహకారం అందజేస్తానని తమకు తగిన హామీ ఇచ్చినట్లు కొండూరు గంగాధర్ తెలిపారు. తాను సంఘానికి న్యాయంగా సేవ చేయాలనే,వచ్చానని,నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో తాను రాజీలేని పోరాటం చేస్తానని,తనకు అహర్నిశలు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగులకు పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ లక్ష్యం

## జల్‌పల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 19):భారతదేశ స్వతంత్రం, ప్రజాస్వామ్యానికి నిర్మాతగా నిలిచిన కాంగ్రెస్ దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టిందని జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ కొత్తపేట్ గ్రామ బస్తీలలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, జల్ పల్లి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ప్రతి పేదవాడి ఆకలి తీరుస్తుందని తెలిపారు. గత పాలకుల ప్రభుత్వం పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి, రాష్ట్రాన్ని మొత్తం అప్పుల పాలు చేశారన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకలి తీరుస్తూ, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. జల్ పల్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త ఒక సైనికుడల పని చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు.

## పాతబస్తీలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు

**అట్టుడికిపోయిన నగరం.... పలు చోట్ల ట్రాఫిక్ సమస్యలు**

**నినాదాలతో అట్టుడికిపోయిన దారుసాలామ్ పరిసరాలు**

**అడుగడుగునా పోలీసుల మోహరింపు.....శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల పహారా**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శనివారం సాయంత్రం నగరం అంతటా ముస్లీంలు,మజ్లీస్ పార్టీ కార్యకర్తలు,పార్టీ నేతలు పెద్ద ఏత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో నగరాన్ని హోరెత్తించారు. గత రెండు రోజుల ముందునుంచే మజ్లీస్ పార్టీ తరపున అన్ని చౌరస్తాల్లో నల్లా జెండాలను అమర్చి,తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం మజ్లీస్ పార్టీ ప్రధాన కార్యాలయం ప్రాంగణం అయిన దారుస్సలామ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో దేశంలోని పలు ప్రాంతాలనుంచి పలువురు ముస్లీం మత పెద్దలు తరలివచ్చి,వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై తమ వ్యతిరేకతను వ్యక్తంచేశారు. అనంతరం మజ్లీస్ పార్టీ అధినేత,హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ సభను ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకువచ్చి,ముస్లీంల హక్కులను కాలరాస్తుందని,బి.జె.పి. నేతలకు తగిన గుణపాఠం నేర్పవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ముస్లీం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశమంతటా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని, అందుకు పూర్తి సహకరించాలన్నారు. ఈ బిల్లును ఏందుకు తీసుకువచ్చారని,బిల్లును తీసుకువచ్చేటపుడు ముస్లీం పెద్దలను ఏమాత్రం సంప్రదించలేదని,నరేంద్రమోడి ముస్లీంల హక్కులను కాలరాసేందుకే తగిన కుట్ర పన్నిందన్నారు. బి.జె.పి. నేతలుమాత్రం ఈ బిల్లు గురించి, ముస్లీంలను తప్పుదారిపట్టిస్తున్నారని,ఈ బిల్లువల్ల ముస్లీంలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ముస్లీం పర్సనల్ లా బోర్డు కింద షియా,సున్నీలందరు ఒకే త్రాటికింద వచ్చి పోరాడవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.దారుస్సలామ్ ప్రాంగణం పరిసరాలు అంతా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ గర్జించారు.ఈ సవరణ బిల్లువల్ల ముస్లీంల హక్కులు,మసీదులు,దర్గాల స్థలాలుకూడ ప్రభుత్వపరం చేసేందుకు కుట్ర జరుగుతుందని, ఇప్పటికే ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు స్థలాలను ప్రభుత్వ స్థలాలుగా ప్రకటించారని,ఇదే విధానం దేశ మంతటా అమలు చేసేందుకు ఈ సవరణ బిల్లు ఎంతో దోహదపడుతుందని ఆయన గుర్తు చేశారు. బాబ్రీ మసీద్ కేసుకూడ తమకు వ్యతిరేకంగా తీర్పు వచ్చిందని,కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఇలాంటి బిల్లులవల్ల రాజకీయ ,మత యుద్ధాలకు దారితీస్తాయన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించి,కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయులు పెట్టిందని ఆయన చెప్పారు. మత యుద్ధాలు జరుగుతాయంటూ నరేంద్ర మోడి ఏకంగా కోర్టులను బెదిరిస్తున్నాడని ఆయన ఆరోపించారు.

## ఇద్దరు డ్రగ్స్ సప్లయర్స్-వినియోగదారుడిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హాష్ ఆయిల్‌ను అక్రమంగా అమ్ముతున్న ఇద్దరిని,ఓ వినియోగదారుడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు,సౌత్ వెస్ట్ జోన్ టీమ్ పోలీసులు పట్టుకుని, వారివద్ద నుంచి సుమారు మూడు లక్షల 70వేల విలువగల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి .....రాంనగర్ గుండుకు చెందిన డి. ఈలిషా వలీ (26), ఆసిఫ్‌నగర్‌కు చెందిన గజ్వేల్లి నిక్కెల్ సాయి (19),లుకల్సి డ్రగ్స్‌ను సరఫరా చేసేవారు. చిక్కడపల్లికి చెందిన గొండ అర్వింద్‌రావులు వినియోగదారుడు. వీరంతా నగరానికి చెందిన వారు కావడంతోపాటు స్నేహితులు. వీరిలో ఈలిషా వలీ స్విగ్గిలో డెలివరి బాయ్‌గా,నిఖిల్ సాయి ప్రైవేట్ సంస్థలో ఉద్యోగి,అర్వింద్‌కుమార్ డెమెస్టిక్ కొరియర్‌లో పనిచేస్తుంటాడు. వీరంతాకల్సి అధికంగా డబ్బు సంపాదించాలంటే గంజాయి,హాష్ ఆయిల్‌ను అమ్మితే అధిక డబ్బులను సంపాదించవచ్చని తగిన పథకాన్ని రచించారు. వీరంతాకల్సి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు ప్రాంతంనుంచి గంజాయి,హాష్ ఆయిల్‌ను తీసుకువచ్చి, నగరంలో తమకు తెలిసిన వారికి అధిక ధరకు వీటిని అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, సౌత్ వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ప్రత్యేకంగా చిక్కడపల్లి పోలీసులతోకల్సి చిక్కడపల్లిలోని పాపయ్య ఏస్టేట్‌వద్ద వీరిని తమ పోలీసులు పట్టుకునివారివద్దనుంచి హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వీరిని చిక్కడపల్లి పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ బి. రాజు నాయక్,ఎస్.ఐ.లు ఆర్. శరత్‌చంద్ర,ఎల్. మౌనిక,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.